# కరీంనగర్ వార్త



శుక్రవారం 21, అక్టోబర్ 2022 16 పేజీలు


## కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే మృతి

### జగపతి మృతి పట్ల పలువురి సంతాపం



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు (87) బుధవారం రోజున అర్థరాత్రి హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో తన రెండవ కుమారుడు రాజేందర్‌రావు వద్దకు వెళ్ళారు. అక్కడే అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

2లో...

## అంగట్లో బతుకమ్మ చీరలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడబిడ్డల కోసమై కోట్లు వెచ్చించి బతుకమ్మ సంబురాల్లో భాగంగా చీరెలను ఉచితంగా పంపిణీ చేశారు. చీరెలు వినియోగించు కోకుండానే మహిళలు చిరు వ్యాపారులకు విక్రయించడంతో వారు ప్రతివారం ఆయా వారసంతలో విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరలు ఇప్పుడు అంగట్లో దర్శనమిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో గురువారం ప్రతివారం వారసంత సాగుతుండగా అంగట్లో కొందరు వ్యాపారులు కుప్పలుపోసి అమ్ముతున్నారు. జగిత్యాల జిల్లా అంగడి బజారులో బతుకమ్మ చీరలను మూటలతో తీసుకువచ్చి అమ్ముకొని సొమ్ము చేస్తున్నారు.

- గ్రామాలలో తిరుగుతూ చిరు వ్యాపారులు చీరల సేకరణ
- ప్రతివారం ఆయా వారసంతలలో విక్రయాలు
- అనేక ప్రాంతాలలో మొక్కజొన్న పొలాల చుట్టూ కడుతున్న చీరలు
- కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము వృథా

2 లో..

- గతంలో రెవెన్యూ సర్వేయర్
- రెండు నెలల కిందట హెడ్ కానిస్టేబుల్
- తాజాగా వేములవాడ మున్సిపల్ కమిషనర్

2 లో..



## ఏసీబీ దూకుడు

### అవినీతిపరుల గుండెల్లో దడ

**వేములవాడ, ప్రభాతవార్త :** అవినీతిపరులపై అవినీతి నిరోధక శాఖ కొరడా ఝుళిపిస్తోంది. వరుస దాడులతో దూసుకు పోతుంది. గతం కంటే భిన్నంగా దాడులు నిర్వహిస్తూ... లంచగొండులతో పాటు ఇచ్చిన వాళ్లను సైతం వదలడం లేదు. పక్కా ఆధారాలతో సహా అక్రమార్కులను పట్టుకుంటూ ... ఊచలు లెక్కపెట్టేలా చేస్తోంది. సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుంటూ అడుగులు ముందుకేస్తోంది. ఏ స్థాయి అధికారులైనా సరే... దాడులు చేస్తూ అవినీతిని బట్టబయలు చేస్తోంది... వేములవాడ నియోజకవర్గంలో వరుస ఏసీబీ దాడులతో అవినీతిపరుల గుండెల్లో దడ మొదలైంది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి దానికి నిదర్శనం ఈ ఏసీబీ వరుస దాడులే. గతంలో రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న వ్యక్తిని లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గత రెండు నెలల క్రితం పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా ఉన్న ప్రకాష్ 5 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికాడు. తాజాగా వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు ఓ కాంట్రాక్టు పొడగింపు కోసం 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా బుక్కయ్యాడు. కొద్ది రోజులుగా జరుగుతున్న అక్రమార్కుల పట్టివేత విషయమై వేములవాడ నియోజకవర్గంలో చర్చ మొదలైంది. ఎక్కడ చూసినా ఏసీబీ చర్చే జరుగుతుంది.

## పర్లపల్లిలో నీతి ఆయోగ్ బృందం పర్యటన



16లో...

## నేడు పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం

**చందుర్తి, ప్రభాతవార్త :** అక్టోబర్ 21వ తేదీ పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని చందుర్తి, రుద్రంగి మండలాలకు సరిహద్దు అటవీ ప్రాంతం లింగంపేటలో నిర్మించారు. మావోయిస్టుల మందు పాతరలకు 1999వ సంవత్సరంలో అప్పటి చందుర్తి ఎస్ఐ ఊటుకూరి శ్రీనివాసరావు మృతిచెందారు. ఆయన స్మారకార్థం లింగంపేట శివారులో అప్పటి డీఎస్పీ దామెర నర్సయ్య, అప్పటి ఎస్ఐ ప్రతాప్ స్మారక స్థూపాన్ని నిర్మించారు.



లింగంపేటలో భారీ ఏర్పాట్లు

8వ పేజీలో...




# అంగట్లో బతుకమ్మ చీరలు

మొదటి పేజీ తరువాయి...

పట్టణాల్లో, గ్రామాల్లో చీరలు కొంటామంటూ తిరుగుతూ పోగుచేసి అలా తీసుకువచ్చిన వాటిని అంగట్లో 30 నుంచి 50 రూపాయలకు అమ్ముతున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో తిరిగి చీరలకు బదులు వంట పాత్రలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. బతుకమ్మ చీరలను వ్యాపారులు అంగట్లో లాభంతో అమ్ముకుంటున్నారు. మరికొన్ని చోట్ల కూరగాయలు తోటలకు చుట్టూ రక్షణగా కడుతున్నారు. అనేక ప్రాంతాలలో కోతుల బెడద, రామచిలుకల బెడద, పిట్టల బెడద తదితర విడుదల కోసం మొక్కజొన్న జొన్న,వరి తదితర పంటపొలాల చుట్టూ ఈ బతుకమ్మ చీరలను కడుతుండగా వ్యవసాయ అవసరాల నిమిత్తం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీంతో మార్కెట్లో ఈ చీరలకు ఎక్కువగానే డిమాండ్ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కోట్లు వెచ్చించి బతుకమ్మ చీరలకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్క మహిళలకు అందజేయడంతో వారు వీటిని వినియోగించుకోలేక కొంత డబ్బుకు విక్రయిస్తున్నారు. కోట్లు వెచ్చించిన బతుకమ్మ చీరలు పథకం ఇలా





వ్యాపారులకు లాభం తెచ్చి పెట్టడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సద్దుల బతకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చీరలను కానుకగా అందిస్తుంది. రేషన్ కార్డులో పేరు ఉండి 18 ఏండ్లు పైబడిన అర్హులైన ప్రతి మహిళలకు చీరుల అందిస్తుంది.సిరిసిల్ల మరమగ్గాలపై నేతన్నలు చీరలను తయారు చేస్తుంటారు.ఇందుకు గాను ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది.2017లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. 2022 దసరా పండుగ సందర్భంగా చీరలను పంపిణీచేసింది. కానీ చీరల నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చీరలు కట్టుకోవడానికి కూడా పనికి రావని చెబుతూ వేర్వేరు అవసరాల కోసం ఉపయోగిస్తున్నారు.ఇందుకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఇచ్చే చీరలలో అందరికి కాకుండా హిందూ మహిళలకే అందజేసి వాటిలో కొంత నాణ్యమైన చీరలు ఇస్తేనే ప్రతి ఒక్కరూ వినియోగించుకొనే అవకాశాలు ఉంటాయని,ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి నాణ్యమైన చీరలు హిందూ మహిళలకు ఇచ్చి కోట్లతో తయారు చేసిన బతుకమ్మ చీరలను వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# ఏసీబీ దూకుడు అవినీతిపరుల గుండెల్లో దడ

మొదటి పేజీ తరువాయి...

ఎక్కడ చూసినా ఏసీబీ చర్చే జరుగుతుంది. పక్కా ప్లాన్ సమాచారంతో ఏసీబీ తనదైన శైలిలో అక్రమార్కులను వణికిస్తున్నారు.







వేధిస్తే అంతే...: ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు నీతి నిజాయితీతో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అలాంటి అధికారులు పనుల కోసం వచ్చిన ప్రజలను వేధిస్తే జైలు ఊచలు లెక్కపెట్టే పరిస్థితి వస్తోంది. సాదాసీదాగా ఉన్నటువంటి పనులలో సైతం వేళల్లో డబ్బులు డిమాండ్ చేస్తే బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు. ప్రజలను పీడించిన అధికారులు ఏసీబీకి అడ్డంగా బుక్ అవుతున్నారు. న్యాయబద్దంగా ఉన్నటువంటి వాటిపై కూడా లంచాలకు మరిగితే అధికారుల జీవితాలు దెబ్బతింటున్నాయి. మొత్తానికి అవినీతి అధికారులకు ఏసీబీ దూకుడుతో గుబులు రేకెత్తుతోంది.

**మరికొన్ని శాఖలపై ఏసీబీ నజర్...:**

వేములవాడ పట్టణంలోని రెవెన్యూ, పోలీసుశాఖ, మున్సిపల్ శాఖలపై ఏసీబీ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేశారు. మరిన్ని శాఖలపై ఏసీబీ నజర్ పెట్టినట్లు సమాచారం. కొన్ని శాఖలలో పూర్తిగా అవినీతి పెచ్చుమీరుతోందనే విషయాలను కొందరు ఏసీబీ దృష్టికి తీసుకెళ్లినట్లుగా ప్రచారం జరుగుతోంది. కొందరు అవినీతి అధికారులకు ఏసీబీ దాడులు మింగుడు పడడం లేదు. ఇలాగైతే అక్రమ సంపాదనకు చెక్ పడినట్లుగా అధికారులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. మొత్తానికి లంచగొండి అధికారుల్లో ఏసీబీ వణుకు పుట్టిస్తోంది.

# కేటికే 8వ గనిలో రక్షణ పక్షోత్సవాలు

**భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో రక్షణ పక్షోత్సవాలను గురువారం నిర్వహించారు. 53వ రక్షణ వార్షికోత్సవాలను పురస్కరించుకొని స్థానిక కేటికే 8వ గనిలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ వెంకట్రామిరెడ్డి అద్యక్షతన రక్షణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు రక్షణ బృందం కన్వీనర్ జీఎం క్వాలిటి కే వెంకటేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ రక్షణ అంటే ప్రమాదంను నివారించటంతో పాటు పరిపూర్ణమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ సుఖ సంతోషాలతో జీవించడమే అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలను పాటించాలని సూచించారు. గనులలో రక్షణపై అవగాహన పెంచటం కోసం అనేక చర్యలు చేపడుతున్నప్పటికి ప్రతి ఏటా రక్షణ వారోత్సవాలను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 28 వరకు భూపాలపల్లి ఏరియాలో వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ఎంపి నియమ నిభందనలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రతి ఏటా ఆయా గనులలో రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం గనిలోని వివిధ విభాగాల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. రక్షణ తనిఖీ బృందంకు స్కౌట్స్ అండ్ గైడ్స్ పార్టీ సా ్వగతం పలుకగా, రక్షణకు సంబందించిన లఘు నాటికను అడిచర్ల శ్రీనివాస్ బృందం ప్రదర్శించగా పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు వి శ్రీనాధ్, పి మురళీక్రిష్ణ, సిహెచ్ శ్రీనివాసులు, ఓంప్రకాష్, అమర్‌నాధ్‌రెడ్డి, తోట సత్యనారాయణ, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్‌లు సయ్యద్ అయాజుల్లా, వి శ్రీనివాస్, ఎండి ఖరీం, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, ప్రాజెక్టు ఇంజనీర్ విశ్వనాథ్ వెల్ఫేర్ ఆఫీసర్ సాయిక్రిష్ణ యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మొటపలుకుల రమేష్, ఫిట్ సెక్రటరీలు రాంచందర్, ఎల్ శంకర్‌లు పాల్గోన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

# కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే మృతి

మొదటి పేజీ తరువాయి...

జగపతిరావు 1935లో జన్మించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన మొదటి సారిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. తర్వాత 1978లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. అనంతరం 1989లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా కరీంనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. కొంతకాలం పాటు తెలంగాణ లెజిస్లేచర్ ఫోరం కన్వీనర్‌గా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. తన భార్య సరళాదేవి మరణానంతరం ఎక్కువ సమయం కరీంనగర్ లోనే ఉన్నారు. 2017లో తన భార్య పేరు మీద హరితహారం కార్యక్రమానికి 25లక్షల విరాళం ప్రభుత్వానికి అందజేశారు. జగపతిరావు ప్రకృతి ప్రేమికుడు కరీంనగర్‌లో తన నివాసంలో వేలాది మొక్కలను పెంచి బొటానికల్ గార్డెన్‌గా తీర్చిదిద్దారు. జగపతిరావు రాజకీయ నాయకుడే కాకుండా కవి, వివిధ దినపత్రికల్లో వ్యాసాలు కూడా రాశారు. ఆయన చివరి క్షణంలో బీజేపీ పార్టీకి దగ్గరయ్యారు. రెండు నెలల క్రితం కరీంనగర్‌లో జరిగిన ఓ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో కలిసి మౌనదిశలో పాల్గొన్నారు.

జగపతిరావు మృతి పట్ల ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సంతాపం ప్రకటించారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడని, తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారని వారు తెలిపారు. జగపతిరావు మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు సంతాపం ప్రకటించారు.

# ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

ధాన్యం కొనుగోలుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే ప్రాంతాలలో ముందుగా కేంద్రాలను ఏర్పాటుచేస్తూ అంచెలంచెలుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలన్నారు. జిల్లాలో రెండులక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అంచనాలు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేటప్పుడు రైతులను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, విద్యుత్‌సరఫరా వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తూ తగిన సమాచారం ప్రదర్శింపచేయాలన్నారు. ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని అందించేందుకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశుభ్రంగా ఉండేలా ప్యాడీ క్లీనర్లను ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్ మిషన్లు మాయిచ్చర్ మీటర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తేమ 17శాతంతో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యాన్ని లారీల ద్వారా తరలించాలన్నారు. రవాణాలో హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కావాల్సిన గన్నిబ్యాగులను ముందస్తుగా అందించాలని సివిల్‌సప్లయ్ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా మార్కెటింగ్ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా చెక్‌పోస్టుల ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించాలన్నారు. సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, సహకార శాఖ అధికారి కిరణ్‌కుమార్, పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, సివిల్‌సప్లయ్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటనారాయణగౌడ్ పాల్గొన్నారు.

# కేసీఆర్ కృషితో పల్లెలకు మహర్దశ

## జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్

**తొర్రూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో పల్లెలు అభివృద్ధి చెందుతున్నట్లు జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని వెలికట్టె గ్రామంలో సిఆర్‌ఆర్ నిధుల కింద మంజూరైన నగదుతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నుండి చెరువు కట్ట వరకు సిసి రోడ్డు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో నియోజకవర్గం ప్రగతిపథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, ఉపసర్పంచ్ ఢీకొండ యాకన్న, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రసాధనకోసం ఉద్యమం చేసి అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అదేవిదంగా చాలామంది జైలుకు వెళ్లి వచ్చారని ఇలాంటి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం తాహసీల్దార్ బండి ప్రకాశ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనకోసం ఉద్యమం చేసిన ఉద్యమకారులు నేడు చాలా దయనీయ స్థితిలో ఉన్నారని అలాంటి వారికి ప్రభుత్వ పరంగా ఆదుకుని వారికి అండగా నిలబడాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరగటానికి గాను ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఉద్యమకారులు ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపి స్తామని తాహసీల్దార్ బండి ప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల మండల అధ్యక్షుడు గొగుల రాజిరెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, రాష్ట్ర కార్యదర్శి గుడిసె గట్టయ్య యాదవ్, మంథని విజయ్‌కుమార్, పల్లె రాజయ్య, జిమ్మిడి కొండయ్య, జాడి జంపన్న, కొట్టె సాంబన్న, మల్లేష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందు పిచికారిపై రైతులకు అవగాహన

**- రైతులు పిచికారి సమయంలో జాగ్రత్తలు పాటించాలి**

సైదాపూర్, ప్రభాత వార్త :



పంట పొలాల్లో క్రిమిసంహారక మందులు పిచికారి చేసే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ - బిసిఐ ( భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం) ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి. సతీష్ కుమార్ తెలిపారు. గురువారం సైదాపూర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ - బిసిఐ ( భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం) ప్రాజెక్టు ద్వారా గ్రామ నవ నిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి సౌజన్యంతో గ్రామ రైతులకు రెండు కంటే ఎక్కువ పురుగు మందులపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ... పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు కాంబినేషన్ పురుగు మందులనే వాడాలని, అలాగే పిచికారి సమయంలో రక్షణ దుస్తులు - ఆప్రాన్, మాస్క్, హెల్మెట్, షూస్ ధరించాలని, డబ్ల్యూహెచ్ఓ, జిహెచ్ఎస్‌లోని నిషేదించిన అత్యంత విషపూ రితమైన పురుగు మందులను ఏ పంటలలో కూడా వినియోగించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ పిపిఈ గురించి వాడిన పరుగు మందు ఖాళీ డబ్బాలను సరైన పద్ధతిలో నిర్వీర్యం చేయాలని, 14 సంవత్సరాల లోపు పిల్లలతో ఎలాంటి పనులు చేయించరాదని, ఎరుపు రంగు గుర్తు కలిగిన మోనోక్రోటోపాస్ లాంటి అత్యంత విషపూరితమైన పురుగు మందులు వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో టి. సతీష్ కుమార్, పియు మేనేజర్ సింధు, రామారావు, విష్ణు, రమేష్, తిరుపతి, శ్రీను, నవీన్, జితేందర్ రెడ్డి, అశోక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చిల్లర దొంగలతో, ఆకతాయిలతో ప్రజలకు ఇక్కట్లు



ముస్తాబాద్, ప్రభాతవార్త : మండలంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నా దొంగలని పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తున్నా ఈ మధ్యకాలంలో చిల్లర దొంగతనాల బెడద పెరిగి పోతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. బుధవారం రోజున గుర్తు తెలియని వ్యక్తులు మండల కేంద్రంలో కట్కూరి కిషన్‌కు చెందిన ట్రాక్టర్‌ను తన ఇంటి వద్ద పార్కింగ్ సౌకర్యం లేక రైతు వేదిక పక్కన గల ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయగా ఆ ట్రాక్టర్ యొక్క బ్యాటరీ సుమారు ఎనిమిది వేల అయిదు వందల విలువ గలది దొంగిలించారని కిషన్ ఆరోపిస్తూ తన గోడను వెళ్లబోసుకోగా, చింతల దేవేందర్‌కు చెందిన ట్రాక్టర్ ఇంజన్‌లో ఆకతాయిలు నీరు పోశారని ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. గతంలో మండలంలో నిలిపివున్న వాహనాల నుండి డీజిల్ దొంగతనాలు జరిగాయని ప్రజలు ఆరోపిస్తూ ఆవేదన చెందుతున్నారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని జడ్పిహై స్కూల్‌లో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్‌కె మలన్ గత కొంత కాలంగా రెండు కిడ్నీలు పాడై డయాలసిస్‌తో చికిత్స పొందుతున్నాడు. కాగా పరిస్థితి విషమించిన స్వగ్రామమైన సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం రాంచంద్రాపూర్‌లో వేకువజామున 2గం.లకు మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. సహచర ఉపాధ్యాయుడు మలన్ మృతికి జడ్పిహై స్కూల్ హెచ్‌ఎం అనిత, ఉపాధ్యాయ బృందం విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## వట్టెంలలో దొంగతనం

**- ఒకేరోజు రెండు ఇళ్లలో చోరీ**

**- బంగారం నగదు దోచుకెళ్లిన దొంగలు**

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ మండలం వట్టెంల గ్రామంలో గురువారం దొంగతనం జరిగింది. ఒకేరోజు అదే గ్రామంలో 2 ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. మంద శ్రీనివాస్ తిరుపతి ఇళ్లలో చోరీకి పాల్పడి రెండున్నర తులాల బంగారం, పదివేల నగదు దొంగలు దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న వేములవాడ రూరల్ సీఐ భన్సీలాల్, ఎస్ఐ నాగరాజు పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. దొంగతనాలకు సంబంధించి ఇంటి యజమానుల వద్ద వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీసులు మాట్లాడుతూ ప్రయాణాలకు వెళ్ళినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో నగదు బంగారం ఉంచకూడదన్నారు. రెండు మూడు రోజులు ప్రయాణాలకు వెళ్తే ఇంటిపక్క వారికి చెప్పి వెళ్లాలన్నారు. సాధ్యమైనంత మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను నియంత్రించవచ్చన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయకు జన్మదిన శుభకాంక్షలు తెలిపిన మెకానిక్ సంఘం నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ జన్మదినం సందర్భంగా వారి నివాసంలో జమ్మికుంట మెకానిక్ సంఘం నాయకులు, మెకానిక్ సోదరులందరూ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ సింగవేన ఓదెలు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్, సహాయ కార్యదర్శి మహమ్మద్ నిసార్, ముఖ్య సలహాదారులు మార్క పరమేష్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ముఖ్యమంత్రికి, జడ్పీ చైర్మన్‌కు సర్పంచ్‌ల పాలాభిషేకం

మంథని రూరల్ - ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లాలోని 266 గ్రామపంచాయితీల అభివృద్దికోసం ఒక్కొక్క గ్రామపంచాయతీకి రూ.10లక్షలు ముఖ్యమంత్రి కెసిఆర్ కేటాయించటం పట్ల మంథని మంథనిడివిజన్‌కు చెందిన సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి కెసిఆర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు కనవేన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గ్రామపంచాయితీ అభివృద్ది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని అదేవిధంగా జిల్లా పరిషత్తు చైర్మన్ పుట్ట మధు అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి జిల్లాలోని 266 గ్రామపంచాయితీలకు రూ.10లక్షల చొప్పున అభివృద్ధి కోరకు నిధులు మంజూరు చేస్తూ జీవీ జారీ చేశాడని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్‌లు సిఎం కెసిఆర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించటం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చెన్నవేన సదానందం, కెక్కెర్ల సునిత,కారెంగుల సుధాకర్, పోగుల సదానందం, భీముని పుష్పలత వెంకటస్వామితో పాటు వివిధ గ్రామాల సర ్పంచ్‌లు పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రామగిరి, అక్టోబర్20, ప్రభాతవార్త



మండలంలోని నాగేపల్లి గ్రామా శివారులో గురువారం తెల్లవారుజామున అనుమతులు లేకుండా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లు మైనింగ్ శాఖ సిబ్బంది పట్టుకున్నారు. వివరాలల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోనికి వివిధ ప్రదేశాల్లోంచి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను గుర్తించిన మైనింగ్‌శాఖలోని ప్రత్యేక సిబ్బంది (స్కాడ్) సాయికిరణ్ పట్టుకున్నారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం రామగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## బేయర్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు పరిశుభ్రతపై అవగాహన

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీలకు గురువారం బేయర్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందితో విద్యార్థినీలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కంపెనీ ప్రతినిధి ప్రకాష్ మౌర్య, ఆర్గనైజర్ నల్ల కొండల్ రెడ్డిలు 250 మంది విద్యార్థినీలకు పెన్నులు, కిట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, బాలాజీ, ఆరోగ్య కార్యకర్త వసంత, సూపర్‌వైజర్‌లు శ్రీనివాస్, రాములు, ఆర్ఎంపి రాజేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్‌లో "అమ్మకు గౌరవం"
# ప్రారంభించిన డిఎం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



పసిపాప పాల కోసం గుక్కపెట్టి ఏడుస్తున్నా పదిమందిలో పాలిచ్చేందుకు తడబడే అమ్మల కోసం ॥అమ్మ గౌరవం॥ అనే గదిని ఆర్టీసి డిఎం వెంకట నర్సప్ప గురువారం ప్రారంభించారు. జగిత్యాల పట్టణంలోని అపెక్స్ ఆసుపత్రి వైద్యులు డా. శ్రీకాంత్ సహకారంతో బస్టాండ్‌లోనే ఒక గదిని నిర్మించారు. ఇక నుంచి తమ పిల్లలకు పాలిచ్చేందుకు ఏ తల్లి వెనుకాడరాదని భావించి ఈ గది ఏర్పాటు అని డిఎం తెలిపారు. పది మంది చూస్తున్నారనే అనుమానం లేకుండా పాలిచ్చే ప్రతి తల్లీ ఈ గదిలో తమ పిల్లలకు పాలివ్వొచ్చని ఈ రకంగా అమ్మ గౌరవాన్ని మరింత పెంచే ప్రక్రియ అని డిఎం వెంకట నర్సప్ప అన్నారు. అపెక్స్ ఆసుపత్రి వైద్యుల సహకారం మరువలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది రమేష్, శ్రీనివాస్, వి. శ్రీనివాస్‌రావు, మహేష్‌యాదవ్, ఆర్టీసి సిబ్బంది రమణతో పాటు ప్రయాణికులు ఉన్నారు.

## నాగిరెడ్డిపూర్‌లో పశవులకు లంపిస్కిన వ్యాధి టీకాలు

ప్రభాతవార్త,గంగాధర....

గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామంలో సర్పంచ్ పంజాల లక్ష్మి ఆద్వర్యంలో పశువులకు లంపిస్కిన్ వ్యాధి టీకాలు గురువారం వేసినట్లు




పశువైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో 125 పశువులకు ముందస్తుగా వ్ధాధినిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు. గ్రామంలో ఇంకా మిగిలిన పశువులకు టీకాలు వేయడానికి గంగాధర పశువైద్యశాలను సంప్రదించి వెంటనే టీకాలు వేయించాలని గ్రామస్తులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి గంగాధర బాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ గాండ్ల మధు, గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ పంజాల ఆంజనేయులుగౌడ్ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీని వెంటనే ప్రకటించాలి

### - మాజీ ఎంపీపీ పెంటయ్య

చందుర్తి, ప్రభాతవార్త :



ప్రభుత్వం వెంటనే రైతులకు రుణమాఫీ ప్రకటించాలని రైతు సంక్షేమ సంఘం చందుర్తి మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. ఈ సందర్భంగా రైతు సమస్యలపై చందుర్తి తహసీల్దార్ మజీద్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం రుణమాఫీ హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. వెంటనే ఏకకాలంలో రైతులకు లక్షరూపాయల రుణమాఫీ ప్రకటించాలన్నారు. అలాగే అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు అవినీతి జరగకుండా చూడాలన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్ కవర్లు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పోస్టాఫీసులో ఇన్సూరెన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మల్లారపు రాజయ్య, నాయకులు చంద్రయ్య, వెంకట్‌రెడ్డి, గాజుల సత్తయ్య, కోమటిరెడ్డి సత్యరెడ్డి, దేవయ్య, సత్తయ్య, లక్ష్మీరాజం, కృష్ణ, పెద్ది శ్రీను, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్

కొడిమ్యాల ప్రభాత వార్త:



ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ లో భాగంగా గురువారం స్కూల్ కాంప్లెక్స్ పూడూరు ప్రధానోపాధ్యాయులు, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ శ్రీ అర్కాల శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల నల్లగొండ, ప్రాథమిక పాఠశాల తిప్పాయపల్లిలను సందర్శించి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించినారు. ఎఫ్ఎల్ఎన్ రికార్డులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. బోధన మరింత మెరుగు పరచుకోవడానికి పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సత్యం, ఇంచార్జి ప్ర. ఉ. బి. ప్రవీణ్ కుమార్, సి.ఆర్.పి. తులసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హమాలీలపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి

రుద్రంగి, ప్రభాతవార్త :



హమాలీలపై చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ మండల కేంద్రంలోని రైతులు తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులను దళారీలు అని కించపరిచిన జిల్లా కార్యదర్శి కదారి రాములు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రుద్రంగిలో అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు. గత సీజన్‌లో హమాలీలు రైతుల మధ్య మద్యం మాంసం డిమాండ్ చేస్తూ తూకం మానేసి డిన్నర్లు చేసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురిచేశారని అలాగే గ్రామాన్ని రెండుగా విభజించి ఒకవైపు వారి తూకాలు ముగిసి మరోవైపు భారీగా ధాన్యం రాశులు తూకానికి ఉన్నా వర్షాలకు రైతన్న ధాన్యం తడిసిపోయి లక్షల్లో నష్టపోతున్నా హమాలీలు వచ్చే కూలీ డబ్బుల కోసం ఖాళీగా ఉన్న హమాలీలను తూకం వేయకుండా ఆపేశారని రైతులు ఆరోపించారు. రైతులను ఇన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన హమాలీలపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## విద్యారంగంలో పెండింగ్ సమస్యలపై ముఖ్యమంత్రి చొరవ చూపాలి

ప్రభాతవార్త,గంగాధర..



విద్యారంగం అనేక సమస్యలతో కూరుకు పోయిందని పెండంగ్ సమస్యలపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని సమీక్షించాలని టిఆర్‌టిఫ్ జిల్లా అధ్యక్షులు నందికొండ విద్యాసాగర్‌రావు, రాష్ట్ర బాధ్యులు కె. దయాకర్‌రావు, మధుచంద్ర కోరారు. ఏడేళ్ళుగా పదోన్నతులు, నాలుగేళ్ళ నుండి బదిలీలు లేవన్నారు. రెండు సంవత్సరాలుగా విద్యావాలంటీర్లు నియమించక పోవడంతో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికే ప్రకటించిన ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం పోస్టులు పండిత, పిఇటిల ఉన్నతీకరణ పెండింగింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఆదర్శపాఠశాలలో న్యాయమైన డిమాండ్లు పరిస్కరించకపోగ కేజిబివి, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వెంటనే సమస్యలు పరిస్కారం అయితేనే వద్యారంగం గాడిన పడుతుందని అన్నారు. ఈకార్యక్ర మంలో జిల్లా ప్రధానాకార్యదర్శి చింతపల్లి అశోక్‌రావు, మండలాధ్యక్షులు రాజమనోహర్‌రెడ్డి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పులి సంచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

గతమూడురోజులుగా పులి సంచరిస్తుందన్న సంఘటన సుల్తానాబాద్, పెద్దపల్లి మండలాల్లో ప్రజలను కలవరపెట్టింది. ఫారెస్ట్ అధికారులు పులి అడుగులను గుర్తించడంతో ప్రజలలో భయాందోళనమ మరి ఎక్కువైంది. ఆదివారం ఎలిగేడు మండలంలోని లోకపేటలోని హుస్సేన్‌మియావాగు సమీపంలో పులిఆనవాళ్లు గుర్తించారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూరు అనుబంధమైన దస్తగిరిపల్లి గ్రామశివారులోని వాగు ప్రాంతంలో పులి అడుగులు గుర్తించగా, అధికారులు బుధవారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులోని సమ్మక్క గుట్టపై సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు పులికోసం వెతుకుతున్నారు. నారాయణపూర్ గ్రామం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు ప్రజలకు సూచించారు.

## రాగంపేట ఆరోగ్య ఉపకేంద్రాన్ని పూర్తి చేయండి

### - ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



నిదులు కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిన రాగంపేట ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని మండల ఎంపిటిసి ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జువెరియా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిన 16 లక్షల రూపాయల తో భవన నిర్మాణం 75% పూర్తి అయిందని ఇంకో 5 లక్షలు కేటాయించినట్లయితే భవనం పూర్తి ఆవుతుందని టీకాలు, ప్రభుత్వ ప్రసవాల్లో ముందంజలో ఉన్న రాగంపేట గ్రామానికి చేయుత అందించాలని ఆయన జిల్లా వైద్య అధికారిణి కోరగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## రాష్ట్ర పోలిట్‌బ్యూరో సభ్యునిగా దుంపల జీవన్‌కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన దుంపల జీవన్ కుమార్ జాతీయ మాల మహనాడు రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యునిగా నియా మకం అయ్యారు. హైద్రా బాద్‌లోని నాంపెల్లిలో నిర్వహించిన మాల మహానాడు సమావేశంలో జాతీయ అద్యక్షులు అద్దంకి దయాకర్ రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్‌లు నియామకం ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, మాల మహానాడు కరీంనగర్ జిల్లా కన్వీనర్ కాడే శంకర్, జిల్లా కోఆర్డినేటర్ ఏలుక ఆంజనేయులు, కో కన్వీనర్స్ తాళ్ల వెంకన్న, దామెర సత్యంలకు నా ఆర్థిక కృతజ్ఞతలు తెలుపుతూ జాతీయ మాల మహానాడు బలోపేతానికి నావంతు కృషి చేస్తూ అనునిత్యం జాతిపట్ల కృతజ్ఞతుడిగా ఉంటూ జాతి కోసం ఆహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## మహిళా భవన్‌కు నిదులు కేటాయించాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలో మహిళా భవన్ మిగులు పనుల కోసం నిధులను కేటాయించాలని సర్పంచ్ గుంట రవి ఆద్వర్యంలో గ్రామంలోని పలువురు మహిళలు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కువినతి పత్రం అందజేశారు. వారి సమస్యను తెల్సుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి నాలుగు లక్షల వరకు నిదులను మంజూరు చేస్తాననివారికి హామీ ఇచ్చారు. మహిళలకు అన్నిరకాల వసతులను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

జగిత్యాల వార్త

# మోడల్ విద్యార్థులకు రాజీవ్‌గాంధీ విద్యార్థి పురస్కారాలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు నాగిశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విద్యార్థి పురాస్కర్ పేరిట పురస్కారాలను అందించిన సన్మానించారు. ఈ మేరకు బి. స్రవంతి, ఆర్, రాజ్‌కుమార్, బి. రేష్మా, జె. శృతి, బి. శ్రీనిత్య, ఆశ్రిత, బి. సుస్మిత, డి. నవ్యలకు ఈ అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డిపద్మాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రాబోవు రోజుల్లో రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకోసం గ్రామీణ



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు వారి కావల్సిన స్టడి మెటిరియల్‌ను ఎంసెట్‌కు కావల్సిన మెటిరియల్‌ను అందజేస్తామని అన్నారు. నాగిశేఖర్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ వల్లనే మనదేశం సాంకేతికంగా అభివృద్ది చెందిందని అన్నారు. అయన ఆశ యాలకు అనుగుణంగా గ్రామీణ విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, డిసిసి ఉపాధ్యాక్షులు మల్యాల సుజిత్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మోడల్ స్కూల్ చైర్మెన్ రాజ్‌కుమార్, ఎస్‌సి సెల్ అద్యక్షులు నెరుమట్ల మోహన్, యువజన కాంగ్రెస్ నాయకుడు సాహిద్‌ఖాన్, నాగిశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## సాధారణ ప్రసవ సౌకర్యాలు కల్పించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



జిల్లాలోని గర్భవతులను గుర్తించి వారందరికి సాధారణ ప్రసవాలు చేసుకోనేలా అవగాహన కల్పించాలని జిల్లా వైద్యధికారి సుమాన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో ఎఎన్‌ఎంఎస్‌లు, అశాలతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో హై రిస్క్‌కు గర్భవతులను గుర్తించి ప్రభుత్వ అసుపత్రిలో సాధారణ ప్రసువ సౌకార్యలు కల్పించాలని అదేశించారు. ఎన్‌సిడి కార్యక్రమంలో భాగంగా అలన కేసులను గుర్తించి వారిని వేములవాడ ఏరియా ఆసుపత్రికి పంపిచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తిక్, సంజీవ్, ప్రోగ్రాం అధికారి మీనాక్షి , శ్రీరాములు, రజిత, కృష్ణముర్తి, బాలయ్యా, సురేష్, లింగం, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అధార్ అప్డేట్ క్యాంపు ప్రారంభం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరు అధార్ డాక్యుమెంట్‌ను అప్డేట్ చేసుకోవాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో అవరణలోని అధార్ కేంద్రంలో అప్డేట్ క్యాంప్‌ను మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం అధార్ తీసుకోని తర్వాత కాలంలో అప్డేట్ చేసుకొని వారు వారి వివరాలను అందించి అప్డేట్ చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రజలందరు అవకాశన్ని సద్వినియెగం చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధార్ కేంద్రం నిర్వహకుడు కుసుమ అనిల్, లావాణ్య తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిభిరంలో 35 మంది పరిక్షలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అర్థో సదరం శిభిరం గురువారం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ మురళిదర్ రావు 35 మందికి పరీక్షలు నిర్వహించారు. వివిధ మండలాల దివ్యాంగులకు ఆర్‌యంఓ వైద్యులు రఘు, ఎముక వైద్య నిపుణులు అనిల్ కుమార్, వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ పాపారావు, టైపిస్టు వేణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహాయ కార్మిక ఇంచార్జి అధికారిని కలిసిన నాయకులు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

రాజన్నసిరిసిల్ల జిల్లా సహాయ కార్మిక ఇంచార్జి అధికారి రాజారాం కృష్ణసాగర్‌ని గురువారం పోచమ్మ అలయ దర్మకర్త కూర శ్రీధర్, సాయిబాబా దేవాలయం దర్మకర్త తిరుపతి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛాం అందజేసి శాలువతో ఘనంగా సన్మాంచారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన దళిత దంపతులు

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల తమ కుటుంబానికి న్యాయం జరిగిందని జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తా వద్ద గల డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వెల్గటూర్ మండలం జగదేవుపేట గ్రామానికి చెందిన దళిత మహిళ మంచాల గంగమ్మ దంపతులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గత రెండు నెలల క్రితం తన గ్రామానికి చెందిన అగ్రకులస్తుడు అయిన నల్ల రాజేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి తనపై దాడి చేయగా న్యాయం కోసం రెండు నెలలుగా తిరుగగా తనకు న్యాయం జరుగకుండా అగ్రవర్ణాలు కుట్రలు చేశారని తెలిపారు. చివరకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో మహిళకు హక్కులు కల్పించిన చట్టాల వల్లనే తనకు న్యాయం జరిగిందని పేద మహిళలకు రాజ్యాంగం వల్లనే న్యాయం జరుగుతుందని తెలిపింది. అందుకోసం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశానని తెలిపారు.

## పట్టణంలో అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



యవర్ రోడ్ యందు నూతనంగా నిర్మిస్తున్న డివైడర్‌లలో మొక్కలు నాటిం చాలని అలాగే పార్క్ యందు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పార్క్‌లో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు బాగు చెయ్యాలని అధికారులని ఆదేశించారు. వాకింగ్ ట్రాక్ పరిశీలించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పార్క్‌ని గతం కంటే చాలా అభివృద్ధి చేసాం అని పట్టణ ప్రజలకి వాకింగ్ ట్రాక్ అందుబాటులోకి తీసుకొచ్చినం అని, అలాగే పార్క్ యందు కంపోస్టు పిట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రజలు పార్కును వినియోగించుకోవాలని, అలాగే పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి ప్రవీణ్, ఈఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ అంజద్, వేణు, పాల్గొన్నారు.

## కిడ్నీ సమస్యతో బాధపడుతూ వ్యక్తి మృతి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఎస్‌కె మలాన్(45) గత కొన్ని నెలలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ బుధవారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పేద కుటుంబంలో పుట్టిన మలాన్ కష్టపడి ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ, ప్రభుత్వ ఉద్యోగం కోసం కష్టపడి చదివి ఒకే సంవత్సరంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయ కొలువు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడని స్థానికులు తెలిపారు. ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలో మొదట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ తర్వాత జగిత్యాల జిల్లాలో టీచర్‌గా పనిచేశాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో గత మూడు నెలల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతూ నిమ్స్‌లో వైద్యం పొందుతూ మలాన్ బుధవారం రాత్రి మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇంటి వద్ద తడి చెత్త,పొడి చెత్త వేరు చేయాలి

### జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గంగాధర్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణ నల్లగుట్ట ప్రాంతం వద్ద గల ఇంటర్ మీడియేట్ పాయింట్, కంపోస్టు యార్డ్‌లను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ జి. గంగాధర్. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహిణులు ఇంటి వద్దే తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వడం ద్వారా చెత్త పేరుకుపోయిందని, తడి చెత్త, ఎరువుగా పొడి చెత్త రీసైక్లింగ్ సెంటర్లకు తరలించడం జరుగుతుందని, కావున ప్రజలు అందరూ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించి చెత్తను తడి, పొడిగా వేరుచేసి మున్సిపల్ వాహనములకు ఇవ్వాలని కోరినారు. అలా సేకరించిన తడి చెత్తను పూర్తిస్థాయిలో కంపోస్టు చేయాలని, పొడి చెత్త రిసైక్లింగ్ చేయుటకు, ఇంటి వద్దే కంపోస్ట్ చేసుకొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ ఉన్నారు.

## ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీస్‌ల సైకిల్ ర్యాలీ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సింధూ శర్మ. జగిత్యాలలోని ఓల్డ్ బస్‌స్టాండ్ నుండి తహశీల్ చౌరస్తా గుండా కొత్త బస్టాండ్ వరకు ఉత్సాహంగా సాగిన సైకిల్ ర్యాలీ. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన పోలీస్ వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాలాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్, షార్ట్ ఫిలిమ్స్ , ఫోటోగ్రఫీ, సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిరం కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో డిఎస్పీలు ప్రకాష్, రవీంద్రరెడ్డి, సిఐలు కిషోర్, కృష్ణకుమార్, రమణమూర్తి, కోటేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామన మూర్తి, నవీన్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కారు గుర్తుకే మా ఓటు అంటున్న చౌటప్పల్ ముసలవ్వ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ 9,10వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు ఓ ముసలవ్వ ఎంతో మంది వృధ్దులకు అండగా ఉంటున్న కెసిఆర్‌కే మా ఓటు అంటూ తన మద్దతు భాహాటంగా ప్రకటించిది.

మెటుపల్లి వార్త

# మూడెకరాల భూమి ఇప్పించాలని తాసీల్దార్‌కు వినతి

రామగిరి, అక్టోబర్20, ప్రభాతవార్త

తాము నాగేపల్లి గ్రామంకు చెందిన దళితులమని ప్రస్తుతం పోడు భూముల కొరకు జరుగు తున్న సర్వేలో ఒక్కొక్క కుటుంబంకు మూడెకరాల భూమిని ఇప్పించాలని రామగిరి తాసీల్దార్ చల్లా రాంమోహన్‌కు నాగేపల్లి దళిత కుటుంబాల సభ్యులు విన్నవించారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని ప్రజాపరిషత్ కార్యలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంకు తాసీల్దార్ హాజరై తిరిగి కార్యలయంకు వెళ్తున్న క్రమంలో ఆయనను నాగేపల్లి గ్రామంకు చెందిన పలువురు దళిత కుటుంబాలకు చెందిన వారు ఆయనను కలిసి ప్రసుత్తం జరుగుతున్న పోడు భూముల సర్వేలో



తమకు అవకాశం కల్పించి ప్రతి కుటుంబంకు మూడెకరాల భూమి పట్టా ఇప్పించాలన్నారు. కొందరు భినామిల పేర్లతో ప్రభుత్వ నింబంధనలకు విర్దుంగా పోడు భూముల పట్టాల కొరకు ఒకొక్కక కుటుంబంలోని వారు 20ఎకరాల భూమి కొరకు దరఖాస్తులు పెట్టుకున్నారని పేర్కోన్నారు. అదే విధంగా దరఖాస్తులు పెట్టుకన్న వారిలో భూములున్న వారితో పాటు సింగరేణి ఉద్యోగులు సైతం ఉన్నరని, ప్రస్తుతం సర్వే జరుగుతుందని మేము దళితులమేనని తాము అదే గ్రామంకు చెందిన వారిమని మాకు ప్రసుత్తం ఒక్క ఎకరా భూమి కూడా లేదని, పూర్తి స్థాయిలో విచారించి తమకు న్యాయం చేయాలని వినతి పత్రంలో విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాగేపల్లి గ్రామంకు చెందిన పలువురు దళితులతో పాటు ఎంపిపి దేవక్క, నాగేపల్లి సర్పంచ్, దళిత నాయకులు గద్దల శంకర్ తదితరులున్నారు.

## రామగిరి పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన పెద్దపల్లి డిసిపి రూపేష్ ఐపిఎస్

రామగిరి, అక్టోబర్20, ప్రభాతవార్త



మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను పెద్దపల్లి జిల్లా డిసిపి సిహెచ్.రూపేష్ ఐపిఎస్ పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కను నాటారు. అనంతరం మాట్లాడుతూ సిబ్బందికి కేటాయించిన విధులను నిరంతరంగా అప్రమత్తంగా నిర్వహిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా గ్రామంలోని ప్రజలతో నిరంతరం కలిసి మాట్లాడుతూ గ్రామాల్లో చట్టవ్యతిరేక పనులు జరిగితే వేంటనే పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి నిరంతరంగా వాటిని సంరక్షించి రాబోయ్యే భావితరాలకు స్వఛ్ఛమైన వతావరణం అందించడంకు కృషి చేయాలన్నారు. ఆయన వేంట గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, మంథని సీఐ గడిగొప్పుల సతీష్, రామగిరి పోలీస్‌స్టేషన్ కటికే రవి ప్రసాద్, మహిళ ఎసై దివ్య, స్టేషన్ సిబ్బందిలున్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తాం

### పిఆర్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనందరావు

కొడిమ్యాల ప్రభాతవార్త:



పిఆర్‌టియుటిఎస్ కొడిమ్యాల మండల సభ్యత్వ నమోదులో భాగంగా ఈ రోజు ప్రతి పాఠశాల తిరుగుతూ పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరావు మాట్లాడుతూ త్వరలోనే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు జరుగుతాయని అదే విధంగా 010 ద్వారా వేతనాలు అందే విధంగా పిఆర్‌టియు కృషి చేస్తుందని వారు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు జరుగుతాయని 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తించే విధంగా పిఆర్‌టియు కృషి చేస్తోందని పాఠశాలలో స్కావెంజర్ల నియమించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణరావు, మండల అధ్యక్షులు రాజేశం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రోడ్ల, బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు

చొప్పదండి ప్రభాతవార్త:

నియోజకవర్గంలో గతబారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులను కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తెలిపారు. ఈ మేరకు 8 కోట్ల రూపాయల ప్రతిపాదనాలను రోడ్ల భవనాల శాఖమంత్రి వెముల ప్రశాంత్‌రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్‌ప్రక్రియ ప్రారంభించి పనులు చెపడుతామని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలను తీసుకుంటామని తెలిపారు.

## సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సంగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలో ఉన్న కెడిసిసి బ్యాంకు మరియు ప్యాక్స్ సేవలను వినియోగదారులు వినియోగించుకోవాలని సింగిల్ విండో చైర్మన్‌మేన్నేని రాజనరింగరావు అన్నారు.గురువారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక కెడిసిసి బ్యాంకులో వినియోగదారులతో మాట్లాడుతూ కెడిసిసి బ్యాంకు ఎక్కువ వడ్డీకి డిపాజిట్లు సేకరిస్తుందన్నారు. బ్యాంకు ద్వారా కస్టమర్లకు పీఎం ఎస్బిఐ, పిఎంజిబివై లాంటి ఇన్సూరెన్స్ పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే సింగిల్విండో కొడిమ్యాల ద్వారా రైతులకు చిన్న, సన్నకారు మరియుఎల్టి రుణాలను మంజూరు చేస్తున్నామని ఇట్టి అవకాశాన్ని రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని తెలిపారు.రుణాలు తీసుకున్న రైతులు వినియోగదారులు సకాలంలో వాయిదాలు చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరిచాలని కోరారు.అలాగే కేడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో గూగుల్ పే, ఫోన్ పే, పేటియం సర్వీసులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుడి మల్లికార్జున్‌రెడ్డి, డైరెక్టర్ పర్లపెల్లి ఆనందం, బ్యాంక్ మేనేజర్ నవాబ్, సీఈఓ గంగాధర్, రైతులు వినియోగదారులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల రేగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సదానంద చారి తల్లి ఆనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు గురువారం పాల్గొన్నారు. అనంతరం సదానందచారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియపరిచారు. ఆయన వెంట ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, కోరుట్ల మండలాధ్యక్షుడు కాంతం రాజం, సీనియర్ నాయకుడు అందె మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం నిరసన తెలిపిన బిజెపి నేతలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని మొర్రాయిపల్లె గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టడం లేదని ఆరోపిస్తూ మండల బిజెపి పార్టీ నాయకులు మొర్రాయిపల్లె గ్రామపంచాయతీ సమీపంలో కర్రలతో చిన్న పందిరి గూడులాగా వేసి కేటిఆర్ చిత్రపటాన్ని మెడలో వేసుకున్న ఓ వ్యక్తితో రిబ్బన్ కట్ చేసి ఆ పందిరి గూడుకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించి అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా స్పందించి డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం చేపట్టకపోతే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు, బిజెవైయం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లిఖార్జున్ గెలుపొందడం హర్షణీయం

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా మల్లిఖార్జున్ ఖార్గే గెలుపొందడం హర్షణీయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. మల్లిఖార్జున్ కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో కృషి చేశారాని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన సారథ్యంలో కాంగ్రెస్ మరింత బలోపేతం కానుందన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగే మల్లిఖార్జున్‌తో కలిసి పనిచేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.

## విద్యార్థులకు రాగి జావా పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో రాగి జావాను గురువారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బైరగోని రమేష్, అంచ శ్రీహరిరెడ్డి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాటవాలలో విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా రాగిజావా పంపిణీ కార్యక్రమాన్ని చేపట ఓటడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్కూరి చంద్రయ్య, బొడ్డు రాజయ్య, రాజు, సత్యసాయి ట్రస్టు ప్రతినిధులు శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార దిశగా సర్వసభ్య సమావేశం

### గైర్హాజరు అధికారులపై ఎంపిపి ఆగ్రహం

### ప్రతి సారి చర్యలకు సిఫార్సుచర్యలు మత్రం శూన్యం.?

*రామగిరి, అక్టోబర్20, ప్రభాతవార్త*

రామగిరి మండలప్రజా పరిషత్తు కార్యలయం ఆవరణలో గురువారం ఎంపిపి ఆరేళ్ళి దేవక్క అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సమస్యల పరిష్కార దిశగా సాగింది.! వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండల సర్వసభ్య సమావేశంకు అధ్యక్ష్యత వహించిన ఎంపిపి ఆరేళ్ళి దేవక్క సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గత సమావేశాల్లో గైర్హాజరు అయిన అధికారులపై చర్యలకు కలెక్టర్ సిఫార్సు చేసినప్పటికీ హాజరుకాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. దీనిపై మళ్ళీ కలెక్టర్‌కు సీఫార్సు చేస్తామన్నారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కారించే విధంగా నిరంతరంగా పని చేయాలని అధికారులకు సభ్యులకు ఎంపిపి సూచించారు. అనంతరం వ్యవసాయశాఖ ఏఈ మోహన్, విద్యశాఖలో ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు, విద్యుత్‌శాఖ ఏఈ కిషోర్, మిషన్‌భగీరథ డిఈఈ రాజ్‌కుమార్, బేగంపేట్ వైద్యశాఖ డాక్టర్ చంద్రశేఖర్, రెవిన్యూ అధికారి చల్లా రామ్మోహన్, పంచాయితీ ఏఈ మల్లేషం,



నీటీపారుదల ఏఈ, స్త్రీ సంక్షేమ, సెర్ఫ్, పశుశాఖ, ఆర్‌టీసీ, ఉపాధిహామీ శాఖలకు సంబం ధించిన గత మూడు నెలల అభివృద్ధి నివేది కలను సమావేశంలోని సభ్యులకు సమర్పించారు అధికారులు. అనతరం ఆయా అధికారులు సర్వసభలో సభ్యులకు వివరించారు. అయితే సభ్యులు వివరించిన విద్యశాఖలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలోని క్లాస్ రూముల్లో విద్యార్థుల సంఖ్యాకు మించి కొనసాగింస్తున్నారని, అదే విధంగా పండుగల సెలవుల్లో పాఠశాలలను కొన సాగించడం, కొన్ని పాఠశాల్లో కనీస వసతులపై నిత్యం పరిశీలించి రూల్స్ పాటించని వారిపై చర్యలు తీసుకు కోవాలని సభ్యులు కొప్పుల గణపతి, చిందం మహేష్‌లు అన్నారు. మిషన్ భగీరథలో మిగిలిన పైపులైన్లను పూర్తి చేయాలని సర్పంచులు కొండవేన ఒదేలు, గంట పద్మలు, అదే విధంగా విద్యుత్ శాఖలో నూతన లైన్ల నిర్మాణం చేప్పట్టాలని ఎంపిటీసీ చిందం మహేష్, సర్పంచ్ అల్లం పద్మ, ఎల్4 కెనాల్ కాల్వ పక్క కబ్జాకుగురైతుందని స్థలంను స్వధీనం చేసుకోవాలని కొప్పుల గణపతి, చిందం మహేష్‌లు, పలువురు సభ్యులు సంబంధిత శాఖల అధికారుల దృష్టి పలు సమస్యలను తీసుకెళ్లారు. సంబంధిత అధికారులు సమ స్యలపై పరి ష్కార దిశగా వివర ణలు ఇచ్చారు. ప్రతి సారి చర్యలకు సిఫార్సు చర్యలు మాత్రం శూన్యం.? గతంలో నిర్వహించిన సమా వేశాలకు గైహాజరు అయిన అధికారులపై చర్యలకు కలెక్టర్‌కు విన్నవింస్తున్నమని ఎంపిపి, ఎంపిడిఓ చెబు తున్నారు. అయితే చర్యలు మాత్రం శూన్యమని దీంతో సంబంధిత శాఖలోని అధికారులు హాజరు కావడంలేదని, ఆయా శాఖలో అభివృద్ధి కుంటుపడుతుందని సభ్యులు ఆరోపిస్తున్నారు. మిగిలిన శాఖలు గ్రామీణ అభివృద్ధి శాఖ, అటవీశాఖ, ఆర్‌అండ్‌బీశాఖ, ప్రాథమిక సహకారశాఖ, ఎక్సై జ్‌శాఖ, మత్స్యశాఖ, సాంఘిక సంక్షేమ, సింగరేణి సంస్థ, వాటికి సంబంధించిన అధికారులు హాజరుకాలేదు ఫలితంగా వాటి సంక్షేమంపై నివేదికలు లేవు, చర్చలు జరగలేదు. దీంతో ఈ శాఖలకు సంబందించిన అభివృద్ధి కుంటు పడుతుందని సభ్యులు అరోపింస్తున్నారు. మరీ ఈ అధికారులపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## దళిత బంధుతో మరికొందరికి ఉపాధీ కల్పించాలి

### - ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

*హుజురాబాద్, ప్రభాత వార్త :*



దళితులు దళిత బంధుతో ఉపాధీ పొంది మరికొందరికి ఉపాధీ కల్పించాలని ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. దళిత బంధు యూనిట్‌లో భాగంగా ఆర్యవర్ధన్ డిజిటల్స్ పేరు మీద పిట్టల అపర్ణ - సిద్ధమల్ల వెంకటేష్, బట్టల కనక లక్ష్మి - సిద్దమల్ల రాజేష్‌ల భాగస్వామ్యంలో ఎల్‌ఈడీ స్క్రీన్, ఫోటో స్టూడియో మంజూరు కాగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని స్థానిక రామాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణలో దళితులను అభివృద్ధి చేసేందుకు దళిత బంధు ప్రవేశపెట్టి దళితుల్లో వెలుగులు నింపారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దళిత బంధును దళితులు వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు ముత్యం రాజు, తాళ్ళపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, పురోహితులు శ్రీధరాచార్యులు, పరంకుశం కిరణ్ కుమార్, నిమ్మటూరి సాయికృష్ణ, ముద్దమల్ల క్రాంతి కుమార్, దాసరి గోపి కృష్ణ, సంపంగి రంజీత్, గుడ్డెల్లుల రవి, చౌడమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డితో ప్రచారంలో ముస్తాబాద్ నాయకులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్రవంతిరెడ్డి గెలుపుకోసం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో మునుగోడుకు వెళ్ళి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా వరి వెంకటేష్

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా పోతుగల్ గ్రామానికి చెందిన వరి వెంకటేష్‌ను నియమిస్తూ పార్టీ ఉత్తర్వులను జారీ చేయగా, ముస్తాబాద్ బీజేపీ పార్టీ మండల నాయకులు వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి ఉత్తర్వుల లేఖను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు ఇచ్చిన బాధ్యతకు న్యాయం చేస్తానని తెలుపుతూ పార్టీ నాయకులకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## దళిత యువసేన అద్యక్షునిగా కల్లెపల్లి లక్ష్మణ్

*చొప్పదండి ప్రబాతవార్త:*



మండల పరిధిలోని దేశాయిపేటగ్రామానికి చెందిన కల్లెపల్లి లక్ష్మన్ దళిత యువసేనా జిల్లా అద్యక్షునిగా నియామకం అయ్యారు. ఈమేరకు రాష్ట్ర అద్యక్షులు మారంపల్లి లక్ష్మినారాయణ నియామకం ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా కల్లెపల్లి లక్ష్మణ్ మట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆశయ సాదనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సంఘ అభివృద్ధికోసం కృషి చేసి సంఘాన్ని బలోపేతం చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేత

*రుద్రంగి, ప్రభాతవార్త :*



రుద్రంగి మండలం మానాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్వ విద్యార్థి, పూజారి చందు వాలీబాల్, వాలీబాల్ నెట్‌ను గురువారం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమక్షంలో వీటిని అందించారు. పాఠశాలలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా చందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో ఇటీవల మరణించిన మ్యాకల గడ్డమీది రాజయ్య, సావనపల్లి లచ్చమ్మ కుటుంబాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. వారివెంట మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్, మహంకాళి, చేపూరి నర్సయ్య, పురుషోత్తం, బొద్దు ప్రభాకర్, జీవన్, మల్లేశం, మనోహర్, మహిపాల్, శివ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

*హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు వివిధ కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు సమ్మెట సంపత్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందివ్వగా ఆ బియ్యాన్ని సంపత్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరవింద్, తరుణ్, మనుగొండ సంపత్, గొడుగు గణేష్ పాల్గొన్నారు.

## లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం

*రామడుగు ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఎస్‌బిఎస్ ప్రొడక్షన్ ఆద్వర్యంలో నిర్మిస్తున్న అల్లిబిల్లి ఆంజనేయులు లఘు చిత్రం షూటింగ్ గురువారం మండల కేంద్రంలో తీశారు. ఈ సందర్భంగా నిర్మాత వేములవాడ ద్రోణాచారి దర్శకుడు మడుపు శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లిబిల్లి ఆంజనేయులు లఘుచిత్రం సామాజానికి మంచి సందేశాత్మకమైన చిత్రమని అన్నారు. షూటింగ్ ప్రారంభ సమయంలో మాజీ సర్పంచ్ ముఖ్య అథితిగా హజరవ్వగా కరీంనగర్ జిల్లా గౌడ సంఘం నాయకులు కలర్ సత్తన్న క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ లఘుచిత్రం ఎంతో మందికి ప్రేరణ ఇస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేకప్ మెన్ సాయి చిత్ర రాజు ఆర్టిస్టులు కనపర్తి శ్రీనివాస్, రజిని భాస్కరచారి, రజాక్ రోషిణి, వైశాలి, వర్షచిత్ర బృందం తదితరులు పాల్గోన్నారు

# నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కావాలి

**- గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్**



అంతర్గాం ఎస్ఐ సంతోష్ కుమార్, రామగుండం ఎస్ఐ శరణ్య, టూటౌన్ ఎస్ఐ కళాధర్ రెడ్డి, కమాన్‌పూర్ ఎస్ఐ షేక్ మస్తాన్, కానిస్టేబుల్స్ 80 మంది, డిస్ట్రిక్ గార్డ్స్ 20 మంది, ఉమెన్ కానిస్టేబుల్స్ 20 మంది ఉన్నారు.

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కావాలని గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్ అన్నారు. గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, వన్‌టౌన్ సిఐలు రమేష్‌బాబు, ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి అడ్డగుంటపల్లిలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. వాహన పత్రాలు సరిగ్గా లేని 48 మోటార్ సైకిల్స్, 3 ఆటోలు, ఒక కారును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, నేరస్థులు గానీ, వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం సిఐ లక్ష్మీనారాయణ, టూటౌన్ సిఐలు వేణుగోపాల్, అఫ్జలుద్దీన్, ఎస్ఐలు స్వామి, సుబ్బారావు, శైలజ, ప్రసాద్,

# మంత్రి కేటీఆర్‌ని కలిసిన జాతీయ అధ్యక్షుడు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** నేత కార్మికులకు నేతన్న బీమా వంటి పథకాలు వరంలాంటివని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ని జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్,అధికార ప్రతినిధి వర్ర హన్మండ్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. బీసీ భవనాలు మంజూరి చేయాలని కోరడం జరిగిందన్నారు. త్వరలో జ్యోతి బాపూలే విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తెలిపారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బలహీన వర్గాల పిల్లలకు వెయ్యి గురుకులాలు మంజూరు చేశామని తెలిపారు.విదేశాలలో విద్యను అభ్యసించడానికి తిరిగి చెల్లించకుండా 20లక్షల ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. బీసీల ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# మహిళ సంఘాల సహకారంతో ఇంకుడు గుంతల నిర్మాణాలకు కృషి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అదనపు ప్రాజెక్టు సంచాలకులు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో మహిళ సంఘాల సహకారంతో ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేయాలని,అందుకోసం గ్రామ ఐక్య సంఘాలు,సెర్ప్ సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అదనపు ప్రాజెక్టు సంచాలకులు సుదీర్ అన్నారు. గురువారం జగిత్యాల మండల కేంద్రంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల మండల సమాఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే ఏర్పాటు చేయాలని,సెర్ప్ కార్యక్రమాలు వేగవంతం చేయాలని అన్నారు.జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల ఎంపిడివో రాజేశ్వరి, రామేశ్వరి మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ ఐక్య సంఘాలు, విఓఏలు సర్వేచేసి ఆ గ్రామ సెక్రటరీకి అందివ్వాలని 100% పూర్తి అయ్యేలా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం మానిక్ రెడ్డి,ఎపియం వి.గంగాధర్,సిసిలు గంగారాం, రవీందర్, విద్యాసాగర్, సంతోష్, శ్రీనిధి మేనేజర్లు మారుతి, రాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌందర్య, కార్యదర్శి లత, జమున, సుమలత, సునీత, పద్మ, అశోక్, అన్ని గ్రామాల విఓ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రోల్ ప్లే పోటీల్లో జిల్లెల్ల విద్యార్థినీల అత్యుత్తమ ప్రతిభ

**- మాదక ద్రవ్యాల వ్యతిరేక రోల్ ప్లేకి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి**

**- అభినందించిన డిఈవో రాధాకిషన్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్లలో నిర్వహించిన జిల్లా స్థాయి రోల్ ప్లే పోటీల్లో తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ప్రదర్శించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక రోల్ ప్లేకి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి లభించింది. జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను, పాఠశాల బృందాన్ని, ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి డి.రాధాకిషన్ అభినందించారు. అలాగే ఈ విద్యార్థినీలు 27వ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనబోతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ తెలిపారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా రక్తదాన శిబిరం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమన్ని పురస్కరించుకొని అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక విరుపాక్షి గార్డెన్లో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సింధూ శర్మ హాజరుకావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీఎస్పీ ప్రకాష్ వివిధ సర్కిళ్ల సిఐలు,ఎస్ఐ,పోలీస్ సిబ్బంది,యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు.సుమారు 150 యూనిట్ల బ్లడ్‌ను రెడ్‌క్రాస్ సొసైటీ వారు సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సమాజంకోసం,దేశం కోసం,రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని,వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు.ప్రతీ ఒక్కరూ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు.అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం,రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా,ప్రశాంతంగా ఉన్నారన్నారు.మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే అమరుల త్యాగానికి నిజమైన నివాళి అని తెలిపారు.అమరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతిఏటా పోలీస్ ఫ్లాగ్ డే ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందని ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి రక్తదానం చేయాలని సూచించారు.ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రకాష్, రవీంధ్రరెడ్డి,సీఐలు కిషోర్, కృష్ణకుమార్, రమణమూర్తి, కోటేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్, ఎస్సైలు,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ,సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.





# కిలోన్నర గంజాయి పట్టివేత

**- ముగ్గురు యువకుల అరెస్ట్ - ఆంధ్రా నుంచి తెచ్చినట్లు తెలిపిన పోలీసులు**

**- కాలేజీ విద్యార్థులే లక్ష్యంగా అమ్మకాలకు యత్నం**

**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** యువత, ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు యువకులు గంజాయి తీసుకొచ్చి విక్రయానికి యత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. ఎస్సై ప్రమోద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం…ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్టణం జిల్లాకు చెందిన ఏనుగు సురేష్(పాయకరావుపేట),కీర్తి ఇష్రాయేల్(పాయకరావుపేట), సికింద్రాబాద్ బోయినిపల్లికి చెందిన వెల్లురుకట్ల సందీప్‌కుమార్ కిలోన్నర గంజాయి తీసుకుని మండల కేంద్రానికి వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సురేష్, ఇష్రాయేల్ తో కలిసి సందీప్‌కుమార్ గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. విశాఖపట్టణం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంనుంచి గంజాయి సేకరించి తీసుకొచ్చారు. సందీప్ సహాయంతో మండల కేంద్రంలోని మూడు కళాశాలల విద్యార్థులే లక్ష్యంగా విక్రయించేందుకు వచ్చారు. స్థానికులతో ఈ మేరకు సంప్రదింపులు కూడా జరిపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. వారి సూచన మేరకు మండల కేంద్రానికి వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురినీ పోలీసులు ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా కిలోన్నర గంజాయి దొరికింది. గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరు పర్చి రిమాండ్‌కు తరలించారు.



# నేడు పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం

మొదటిపేజీ తరువాయి...

అప్పటి నుంచి జిల్లా పోలీసు యంత్రాంగం లింగంపేట అమరవీరుల స్మారక స్థూపం వద్ద సంస్మరణ వారోత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ స్మారక స్థూపంలో పోలీసు అమరవీరులతో పాటు నక్సలైట్ల చేతిలో ప్రాణాలు వదిలిన వారి పేర్లను కూడా చేర్చారు. ప్రతి సంవత్సరం ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం లింగంపేట స్థూపం వద్ద జరిగే కార్యక్రమానికి చందుర్తి పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో పాటు జిల్లాలోని పోలీసు అధికారులు హాజరు కానున్నారు. ఈ మేరకు స్మారక స్థూపాన్ని పూలమాలలతో ముస్తాబు చేశారు. అటవీ ప్రాంతంలో ఆకర్షణీయంగా నిర్మించిన స్మారక స్థూపం పలువురిని ఆకర్షిస్తోంది.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎస్. కళావతి

కొడిమ్యాల ప్రభాత వార్త:



బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎస్. కళావతిఅన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాలవల్ల కలిగే అనర్థాలపై, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్ వైజర్ విదార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాలలో ప్రచారం చేయాలని, అలాంటి సంఘటనల గురించి తెలిస్తే 1098 గానీ, మాకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూబాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ఎస్. బాలకృష్ణరెడ్డి, సామాజిక కార్యకర్త జి. గంగాధర్, 1098 హెల్ప్‌లైన్ మెంబర్ ఎ. రజిత, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, అధ్యాపకులు నర్సయ్య, జయపాల్‌రెడ్డి, ప్రభాకర్, సుమన్, భాస్కర్, జయశీల, ప్రవీన్, బాలాజి సింగ్, ఆఫీస్ సిబ్బంది రవీందర్, బాబుమియా, మొండయ్య, వాలింటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్‌కు స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ ను నియంత్రించేందుకు సిగ్నల్ సిస్టం ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ బాలరాజ్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటు చేసేందుకు ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్సై దత్తు ప్రసాద్ లతో కలిసి నూతన సిగ్నల్ పాయింట్ ఏర్పాటు కోసం అంబేద్కర్ చౌరస్తాలో స్థలాన్ని పరిశీలించారు. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.

## పారమిత పాఠశాల విద్యార్థులకు జాతీయస్థాయి కరాటే పోటీలలో పతకాలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త



ఇటీవల ఒరినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు ఎస్సీ రైల్వే ఇండోర్ స్టేడియం సికింద్రాబాద్‌లో డి యాదగిరి దేవర మార్షల్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు పి ప్రశాంత్ తెలిపారు. ఇందులో కటా విభాగంలో అయిదవ తరగతికి చెందిన విద్యార్థులు ఎం ప్రణవ్ సాయి (గోల్డ్ మెడల్), ఎస్ రిషి (సిల్వర్ మెడల్), ఎస్ రిషిక్ (కాపర్ మెడల్) అదే విధంగా వెపన్ కటా విభాగంలో ఏడవ తరగతికి చెందిన ఎన్ బాల సుజన్ (కాపర్ మెడల్) పతకాలు సాధించారు. ఈ పతకాలను సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా:ఇ ప్రసాద్‌రావ్, డైరెక్టర్స్ అనుకర్‌రావు, వినోద్ రావు, హనుమంతారావు, ఛీఫ్ కరాటే మాస్టర్ వసంత్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు పి ప్రశాంత్, ఆనంద్, కమలాకర్, కోఆర్డినేటర్స్ సరిత, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్‌క్రైమ్‌ల, డ్రగ్స్‌లపై అవగాహన

### క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి : డిసిపి రూపేష్

రామగిరి, అక్టోబర్20, ప్రభాతవార్త

మండలంలోని మంథని జేఎన్‌టీయూలో కళాశాలలోని సైబర్‌క్రైమ్, డ్రగ్స్ పై తదితర అంశాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహణలో భాగంగా ప్రతి విద్యార్థి కమశిక్షణతో యువత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ ఐపిఎస్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే గురువారం రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై కటికే రవి ప్రసాద్ ఆధ్వర్యంలో మండలం లోని మంథని జేఎన్‌టీయూలో కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌ల, డ్రగ్స్, ట్రాపిక్‌రూల్స్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్స్, షీ టీం, తదితర అంశాలపై విద్యార్థులకు అవగహన కార్యక్రమంను నిర్వహించగా ముఖ్య అతిధిగా పెద్దపల్లి డిసిపి రూపేష్ ఐపిఎస్ హాజరైయ్యారు. ఈ సందర్బంగా



విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థిదశ నుంచే క్రమశిక్షణతో చదువుతు ఎంచుకున్న ఉన్నశిఖరాలు అవరోధించి వారి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకు రావాలన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థి ప్రస్తుతం ఇంటర్ నెట్ 24గంటలు వాడుతున్నారని దానివల్ల అధిక శాతం విద్యార్థులు వివిధ రూపాల్లో సైబర్‌క్రైం నేరగాళ్ల మోసల్లో చిక్కుకుంటున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి సైబర్‌క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరికి తమవంతుగా తమ తల్లిదండ్రులతో పాటు పలువురికి అవగాహనలు కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్‌కు దురంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్‌కు బానిసైలై వారి జీవితాలు నశానం చెసుకోవద్దన్నారు. ఎవరై డ్రగ్స్ వినియోగించిన సరఫరా చేసిన చట్టరీత్య కఠిన చర్యలు తప్పావని హెచ్చారించారు. అదే విధంగా సరఫరా చేసే, సేవించే వారి వివరాలను తెలియ జేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు వారిని రక్షించిన వారు అవుతారని అన్నారు. అలాగా షీ టీంకు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి ఫిర్యాధులు చేస్తే తక్షణమే తమ సిబ్బంది ఆపదలో ఉన్నవారి ప్రదేశంకు చేరుకొని రక్షిస్తారని అన్నారు. అదే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి లైసెన్స్ కలిగి ఉండి ట్రాపిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడు పాలన్నారు. తదితర చట్టవ్యతిరేక కార్యక్ర మాలపై అవగాహణను కల్పించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, మంథని సీఐ గడిగొప్పుల సతీష్, రామగిరి పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై దివ్య, జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్, లెక్చలెర్స్, విద్యార్థులున్నారు.

# జోతిష్మతిలో సిల్వర్ జుబ్లీ వేడుకలు

### -ఆన్‌లైన్‌లో విద్యార్థులతో మాట్లాడిన ఇస్రో మాజీ చైర్మన్ కిరణ్‌కుమార్

### -నేడు చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, గ్లోబల్ హెడ్ ఆఫ్ టిసియస్ బాలాప్రసాద్ లెక్చర్

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జుబ్లీ సంవత్స రంలో అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా అనుభవజ్ఞులైన నిష్ణాతులతో లెక్చర్ సీరీస్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో మొదటి రోజు గురువారం ఇస్రో మాజీ చైర్మన్ ఏఎస్ కిరణ్‌కుమార్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఇండియన్ స్పేస్ ప్రోగ్రాం అంశం గురించి వివరించారు. విద్యా ర్థులు భావిభారత సైంటిస్టులుగా ఎదగాలని పిలుపు నిచ్చారు. భారత స్పేస్ రంగం ఎలాం అభివృద్ధి చెందిందో...వాటి ఉపయోగాలు వివరించారు. రెండో రోజు శుక్రవారం టీసీఎస్ ఇన్నోవేటివ్ ఆఫీసర్ అండ్ గ్లోబల్ హెడ్ పెద్దిగారి బాలాప్రసాద్, వేడుకలకు హాజరు కానున్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్-సైబర్ సెక్యూరిటీ అంశంపై విద్యార్థులకు లెక్చర్ ఇవ్వనున్నారు. మోడ్రన్ సైబర్ సిస్టమ్‌లో ఇన్ఫర్మేషన్ లెక్నాలజీలు, కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఆపరేషన్ టెక్నాలజీ కొలాబరేషన్ టెక్నాలజీస్ అంశాల్లో సైబర్ సెక్యూరిటీ ఛాలెంజెస్, అవకాశాలను వివరిస్తూ టెక్నాలజీ అనేది ఒక చోదక శక్తిగా



మారిన తీరును వివరిస్తారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ శ్రీనివాస్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, యూఫర్ నేషన్ ప్రతినిధి దశక చంద్ర మాట్లాడుతూ ప్రతీ 11సెకన్లకు ఒక సైబర్ అటాక్ ఇండియాలో జరుగుతోందన్నారు. సైబర్ అటాక్ అంటే కేవలం డబ్బుల కోసం బ్యాకులపై జరిగేది కాదని ఎడ్యుకేషన్ సెక్టార్‌లో(రీసెర్చ్ రంగంలో)75శాతం, ప్రభుత్వ సంస్థలపై 47శాతం, కమ్యూనికేషన్ రంగంలో 51శాతం, ఐఎస్పీ, ఎంఎస్‌పీ రంగంపై 67శాతంసైబర్ అటాక్ జరుగుతున్నాయని వివ రించారు. కనీసం ప్రతి పదిహేను రోజులకోసారి పాస్వర్డ్ మార్చుకోవాలని సూచించారు. అజాగ్రత్త వహించడం వల్లే సైబర్ దాడులు చేయడంద్వారా నష్టపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇండియాలో 3.5మిలియన్ల ఉద్యోగ అవకాశాలు



ఉన్నాయని సైబర్ సెక్యూరిటీలో విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ రావు, కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బి సహస్ర అండర్ 16 బాలికల విభాగంలో డిస్క్ త్రో పోటీలలో పి శాంతికుమార్, బాలుర విభాగంలో 100,200మీటర్ల లాంగ్ జంప్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 22,23న హనుమకొండ జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని ఇండియన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మాటేటి సంజీవ్ తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల స్కూల్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్, కరస్పాండెంట్ మాటేటి కృష్ణప్రియ, ప్రిన్సిపల్ అంటోనీ, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, శివ కుమార్, ప్రవీణ్ లను అభినందించారు.

## నేడు గంగాధర మండలంలో జెఎస్ఎ టీం, కలెక్టర్ పర్యటన

ప్రభాతవార్త,గంగాధర....

మండలంలోని వివిధ రకాలైన అభివృద్ది పనులపై జెఎస్ఎ టీంతో,కరీంనగర్ జిల్లా కలెక్టర్ కర్ణన్ శుక్రవారం పర్యటన చేస్తున్నన్నట్లు మండల తబివృద్ది అధికారి వై. బాస్కర్‌రావు తెలిపారు. ర్యాలపల్లి, గంగాధర గ్రామాలలో జెఎస్ఎ టీం బృందంతో పర్యటించి పనులను పరిశీలించనున్నారని అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన వార్డు సభ్యులు గాలిపెల్లి లక్ష్మి రాజయ్య గురువారం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఎల్‌కేజీ విద్యార్థులకు ఐదు వేల రూపాయల విలువ గల పుస్తకాలను తన తల్లి బుచ్చమ్మ స్మారకార్థం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ అజీమ్, నాయకులు రామిడి మల్లయ్య, మహేష్, శంకర్, కుశాలు, గోపాల్‌రావు, ఉపాధ్యాయులు రజిత తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కావాలి

**- గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కావాలని గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్ అన్నారు. గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, వన్‌టౌన్ సిఐలు రమేష్‌బాబు, ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి అడ్డగుంటపల్లిలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. వాహన పత్రాలు సరిగ్గా లేని 48 మోటార్ సైకిల్స్, 3 ఆటోలు, ఒక కారును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, నేరస్థులు గానీ, వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం సిఐ లక్ష్మినారాయణ, టూటౌన్ సిఐలు వేణుగోపాల్, అఫ్జలుద్దీన్, ఎస్ఐలు స్వామి, సుబ్బారావు, శైలజ, ప్రసాద్, అంతర్గాం ఎస్ఐ సంతోష్ కుమార్, రామగుండం ఎస్ఐ శరణ్య, టూటౌన్ ఎస్ఐ కళాధర్ రెడ్డి, కమాన్‌పూర్ ఎస్ఐ షేక్ మస్తాన్, కానిస్టేబుల్స్ 80 మంది, డిస్ట్రిక్ట్ గార్డ్స్ 20 మంది, ఉమెన్ కానిస్టేబుల్స్ 20 మంది ఉన్నారు.

# ముదిరాజుల సంక్షేమానికి పాటు పడతా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ముదిరాజ్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి తన వంతు పాత్ర పోషిస్తానని ప్రగతి మృత్స్య కార్మిక సేవా సమితి ముత్తారం మండల అధ్యక్షుడు బియ్యాని క్రిష్ణ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన క్రిష్ణకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పుస్తెం శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మునుగోడు నియోజక వర్గం ఉప ఎన్నికలలో భాగంగా ఇంటింటా ప్రచారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నాంపల్లి మండలం దామెర గ్రామంలో ఇంటింట ప్రచారంలో భాగంగా



స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళుతూ కారు గుర్తుకు ఓటు వేసి తెరాసా అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభ్యర్థించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ పెదెడ్డులు, మాజీ సర్పంచ్ పొలగాని శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొట్టు జగన్, రాజయ్య, ఎల్లయ్య, యాదయ్య, ఇలేందర్, పూదరి రమేష్, గ్రామ యువకులు, తెరాసా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో క్షుద్రపూజల కలకలం...

**- ఉలిక్కిపడ్డ గ్రామస్తులు**

తంగళపల్లి, ప్రభాతవార్త



తంగళపల్లి మండలంలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కలకలం సృష్టిస్తోంది. మండలంలోని రామచంద్రాపూర్, చిన్నలింగాపూర్ గ్రామాల సరిహద్దుల్లో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు మూడు రోజుల క్రితం ఈ సంఘటన జరిగినట్లు ప్రజలు భావిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగాజెడ్‌పిచైర్‌పర్సన్‌జన్మదినవేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



కరీంనగర్ జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ జన్మదిన వేడుకలను మండల టీఆర్ఎస్ నాయకులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, జెడ్‌పిచైర్‌పర్సన్‌చే కేక్ కట్ చేయించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ జూడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర ఈనెల 23న తెలంగాణాలో ప్రవేశిస్తున్న సందర్భంగా తెలంగాణ జూడో యాత్ర చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశాన్ని దేశ ప్రజలను ఏకం చేయడానికి రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన ఈ పాదయాత్రకు తెలంగాణా ప్రజలు మద్దతు తెలిపి పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గాలిపెల్లి లక్ష్మి రాజయ్య గురువారం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఎల్‌కేజీ విద్యార్థులకు పుస్తకాలను తన తల్లి బుచ్చమ్మ స్మారకార్థం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ అజీమ్, నాయకులు రామిడి మల్లయ్య, మహేష్, శంకర్, కుశాలు, గోపాల్‌రావు, ఉపాధ్యాయులు రజిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీని వెంటనే ప్రకటించాలి

**- మాజీ ఎంపీపీ పెంటయ్య**

చందుర్తి, ప్రభాతవార్త :



ప్రభుత్వం వెంటనే రైతులకు రుణమాఫీ ప్రకటించాలని రైతు సంక్షేమ సంఘం చందుర్తి మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. ఈ సందర్భంగా రైతు సమస్యలపై చందుర్తి తహసీల్దార్ మజీద్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం రుణమాఫీ హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. వెంటనే ఏకకాలంలో రైతులకు లక్షరూపాయల రుణమాఫీ ప్రకటించాలన్నారు. అలాగే అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు అవినీతి జరగకుండా చూడాలన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్ కవర్లు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పోస్టాఫీసులో ఇన్సూరెన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మల్లారపు రాజయ్య, నాయకులు చంద్రయ్య, వెంకట్‌రెడ్డి, గాజుల సత్తయ్య, కోమటిరెడ్డి సత్యరెడ్డి, దేవయ్య, సత్తయ్య, లక్ష్మీరాజం, కృష్ణ, పెద్ది శ్రీను, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రాగి జావా పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో రాగి జావాను గురువారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బైరగోని రమేష్, అంచ శ్రీహరిరెడ్డి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాటవాలలో విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా రాగిజావా పంపిణీ కార్యక్రమాన్ని చేపట ఓటడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్కూరి చంద్రయ్య, బొడ్డు రాజయ్య, రాజు, సత్యసాయి ట్రస్టు ప్రతినిధులు శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై లైంగింక వేధింపులకు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రవిగౌడ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిఎవి స్కూల్‌లో ఎల్‌కెజి విద్యార్థినిపై ప్రిన్సిపాల్ మాధవి డ్రైవర్ రజిని కుమార్ విద్యార్థిపై రెండు నెలలుగా లైంగిక వేధింపులకు గురిచేశాడని ఆరోపించారు. రజిని కుమార్‌ను కఠినంగా శిక్షించాలని బిసి విద్యార్థి సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. స్కూల్‌కి వెళ్లాలంటేనే విద్యార్థులు భయపడుతున్న నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా రజిని కుమార్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేదంటే భవిష్యత్తులో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం డివిజన్ ఇంచార్జి ఇల్లందుల ప్రకాష్, సిరిసిల్ల మండల అధ్యక్షుడు మట్టి నరేష్, తంగళపల్లి మండల నాయకులు అల్లే నిరాజ్, బత్తిని రోహిత్‌గౌడ్, దుబ్బాక అజయ్ కుమార్, బోనాల క్రాంతి, గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ గొంతుక ఆలేటి శ్రీరామ్

### -- జమ్మికుంట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్ ప్రధాన అనుచరుడు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా, టిఆర్ఎస్వీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమ నాయకుడు ఆలేటి శ్రీరామ్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ సమయంలో నుంచి అనేక కార్యక్రమాల్లో సిఎం కేసీఆర్, కేటిఆర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనన్న ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల సమస్యలతో అనేక సార్లు టిఆర్ఎస్ పార్టీ కోసం అనేక సమస్యల పైన అనునిత్యం కొట్లాడిన వ్యక్తి ఆలేటి శ్రీరామ్. ఈటల రాజేందర్ లాంటి నాయకులు మంత్రిగా ఉండి టిఆర్ఎస్ పార్టీని కథం చేయాలని కుట్రలు పన్నినా కూడా ఏ ఒక్కరోజు అలసట తెలియకుండా అలిసిపోకుండా పార్టీ కోసం కష్టపడి కుట్రలు పన్నిన వ్యక్తులను ఎదిరించి పోరాడిన వ్యక్తి అని తెలిపారు. ఇప్పటి వరకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా కొనసాగిన విద్యార్థి ఉద్యమ నాయకులు, బిసిల ముద్దుబిడ్డ టంగుటూరి రాజ్‌కుమార్ అన్న నాయకత్వంలో అనేక విద్యార్థి ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఇప్పుడు టిఆర్ఎస్‌లో కొనసాగుతున్న కొందరు నాయకులు హేళన చేసిన, ఇబ్బందులు పెట్టిన టిఆర్ఎస్ పార్టీ కోసం భరించి ముందుకు సాగానే తప్ప ఏనాడు వెనకడుగు వేయలేదని ఆయన పేర్కొన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా రైతుల సమస్యలు తెలిసిన రైతు కుటుంబం నుండి వచ్చిన ఆలేటి శ్రీరామ్ కే మార్కెట్ వైస్‌చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని అందరం ఆశిద్దాం.



## పురుగు మందుల పిచికారిపై రైతులకు అవగాహన

### -- రైతులు పిచికారి సమయంలో జాగ్రత్తలు పాటించాలి
### -- మేనేజర్ కె. మహేందర్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

పంట పొలాల్లో క్రిమిసంహారక మందులు పిచికారి చేసే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మేనేజర్ కె. మహేందర్ తెలిపారు. గురువారం జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో పంట పొలాల్లో పురుగుమందుల పిచికారిలో రైతులు వినియోగించాల్సి న మందులు, తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని కేశవపూర్ ఉత్పత్తి దారుల సంస్థ గ్రామంలో నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ – బిసిఐ ( భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం) ప్రాజెక్టు ద్వారా గ్రామ నవ నిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి సౌజన్యంతో గ్రామ రైతులకు రెండు కంటే ఎక్కువ పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు కాంబినేషన్ పురుగు మందులనే వాడాలని, అలాగే పిచికారి సమయంలో రక్షణ దుస్తులు – ఆప్రాన్, మాస్క్, హెల్మెట్, షూస్ ధరించాలని, డబ్ల్యూహెచ్ఓ, జిహెచ్ఎస్‌లోని నిషేదించిన అత్యంత విషపూరితమైన పురుగు మందులను ఏ పంటలలో కూడా వినియోగించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ పిపిఈ గురించి వాడిన పరుగు మందు ఖాళీ డబ్బాలను సరైన పద్ధతిలో నిర్వీర్యం చేయాలని, 14 సంవత్స రాల లోపు పిల్లలతో ఎలాంటి పనులు చేయించరాదని, ఎరుపు రంగు గుర్తు కలిగిన మోనోక్రోటోపాస్ లాంటి అత్యంత విషపూరితమైన పురుగు మందులు వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె, బిసిఐ పియు మేనేజర్ కె. మహేందర్, ప్రాజెక్టు సిబ్బంది దాట్ల నరేష్, మోహన్, అనిల్, రాజేందర్, కార్తీక్, రఘు, నాగరాజు, రాకేష్, సాంబశివ రెడ్డి, మల్లారెడ్డి, లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీను, పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

### -- ఉదారతను చాటుకున్న దళిత రత్న అవార్డు గ్రహీత ప్రభాకర్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సి పల్ పరిధిలోని 16వ వార్డుకు చెందిన పూర్వ కొత్తపల్లి గ్రామ పంచాయితీ మాజీ వార్డు సభ్యులు ఎలగందుల శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి, పిల్లల ఉన్నత విద్య కోసం తన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ గన్నీస్ వ్యాపారి మద్ది రవి సహకారంతో క్వింటాల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మారపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు అంబాల రాజు, సిరికొండ రాజేష్, అంబాలపల్లె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలివస్తున్న ఇసుక లారీని పట్టుకున్న గ్రామస్థులు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని చిన్నకొమర గ్రామంలో గురువారం ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న గ్రామస్థులు పట్టుకున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... అక్రమంగా ఇసుకను తీసుకెళ్తున్న లారీ (ఏపి 30 వి 9339) పట్టుకుని మైనింగ్ ఏడికి సమాచారం అందించగా మైనింగ్ సూపర్‌వైజర్ సతీష్, ప్రశాంత్ వచ్చి లారీని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. లారీ డ్రైవర్ చెప్పిన వివరాల ప్రకారం... బుధవారం రాత్రి బాయమ్మపల్లి గ్రామంలో ఇసుకను లోడ్ చేసుకుని గుంపులకు వెళ్తుండగా రోడ్డు పూర్తిగా ధ్వంసమైన కారణంగా గూడెం నుండి మల్యాల, జగ్గయ్యపల్లి, భీమరపల్లె మీదుగా పోత్కపల్లికి వెళ్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు అడ్డగించి తగిన ఆధారాలు చూపించమనగా డ్రైవర్ లారీ దిగి పారిపోతుండగా మైనింగ్ ఏడికి సమాచారం అందించిన వెంటనే ఏడి సంబంధించిన సూపర్‌వైజర్లు పంపించి లారీని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ప్రజలు మేలుకోకపోతే ప్రతి గ్రామంలో ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసమై జనజీవనం అస్తవ్యస్త మవు తుందని, ఇప్పటికైనా గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు మేల్కొని ఇటువంటి లారీలను ఎక్కడికక్కడ నిలిపివేసి సంబంధిత అధికారులకు సమాచారం అందించి వాటిని నిరోధించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రెడ్డి రజనీకాంత్, ఎంపిటిసి రాగిరి రవీందర్ రెడ్డి, మనోజ్, చిన్న కొమిర గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి జన్మదిన వేడుకలు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సి పల్ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన



ఆనాధాశ్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనాధాశ్రమంలోని పిల్లలకు కేక్ కట్ చేసి స్వీట్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ... పాడి శాలిని రెడ్డి రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారి కుటుంబం ఆయురారోగ్యాలతోని చల్లగా వర్ధిల్లాలని ఇల్లందకుంట శ్రీశ్రీ సీతారామచంద్రస్వాముల వారి ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన అనాధాశ్రమం నిర్వాహకులు గోపరాజు వీరస్వామి, ఇనుగాల సతీష్, ఇనుగాల రాకేష్, రాజేష్, ప్రశాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి సర్వే నిర్వహిస్తున్న వైధ్యాధికారి

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామపంచాయితీ పరిధిలోని గుడాటి పల్లెలో ఆయుష్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని



ఏర్పాటు చేయడం జరుగుతుందని మొలంగూర్ ఆయుష్ వైద్యశాల వైద్య అధికారిని సంధ్యారాణి గురువారం తెలిపారు. డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ.... మొలంగూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని గుడాటి పల్లెలో ఆయుష్ ఆధ్వర్యంలో ఈనెల 22 శనివారం ఉదయం ఆయుష్ రీజినల్ డైరెక్టర్ రవి నాయక్ ఆదేశం మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని గుడాటిపల్లిలో ఇంటింటి సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఆయుష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకుని వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను మర్చిపోవద్దని జమ్మికుంట కాంగ్రెస్ నాయకుల ప్రచారం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని మర్చిపోవద్దని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాల్వాయి స్రవంతిని ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ ఓటర్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి ఓటు వేసి గెలిపించి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. బిజెపి కార్యకర్తలను సైతం వదలకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను మర్చిపోవద్దని, సంక్షేమ పథకాలను వివరిస్తున్న తెలంగాణ ఇచ్చిన తల్లిని మరిచిపోవద్దని, సోనియమ్మ రాజ్యం రావాలని, ఆడబిడ్డకు ఒక అవకాశం కల్పించమని, మీ ఇంటి ఆడబిడ్డకు అండగా ఉంటూ మీ ఊరు సమస్యలను అసెంబ్లీ వరకు తీసుకెళ్ళి మీకు న్యాయం చేస్తుందని, మునుగోడు గడ్డ అంటే కాంగ్రెస్ పార్టీ అడ్డ అని నిరూపించాలని అన్నారు. ప్రజలారా ఒక్క అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి గెలిపించాలని వారు కోరారు.

ఆదిలాబాద్ వార్త

# పోలీసు అమరుల కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట

★ జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రత్యేక గౌరవం ఉంటుందని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లాకు చెందిన 9 మంది అమరవీరుల కుటుంబ సభ్యులకు చెందిన వారితో జిల్లా ఎస్పీ సమావేశమయ్యారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమరవీరుల కాలనీలో పలు సమస్యలు ఉన్నట్లు తెలియజేగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలియజేశారు. ప్రజల క్షేమం, రక్షణ కోసం ప్రాణాలు అర్పించే పోలీసుల త్యాగాలు మరువలేనివని సదాస్మరించుకొని వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి మహమ్మద్ యూనస్ అలీ, సీసీ దుర్గం శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ



## మద్దతు ధరపై ప్రత్యేక అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని సుంకిడి గ్రామంలో గల రైతు వేదికలో కనీస మద్దతు ధర గురించి ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రభుత్వం ఈ ఏడాది పత్తి పంట మద్దతు రూ. 6380 ప్రకటించారని అధికారులు తెలిపారు. దీంతో పాటు రైతులకు సోయాబీన్ పంట కనీసం మద్దతు ధర కంటాలకు రూ.4300, కందులకు కనీస మద్దతు ధర రూ. క్వింటాళ్లకు రూ.6600లు ఉన్నాయి. సీసీఐకి పత్తి అమ్ముకునే ముందు రైతులు ఒరిజినల్ రైతు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని కోరారు. గుర్తింపు కార్డు లేని పక్షంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారితో జారీ చేయబడిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రం తప్పకుండా తీసుకు రావాలని కోరారు. ఈఅవగాహన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేందర్ యాదవ్, తలమడుగు వ్యవసాయ అధికారి మహేందర్, జిల్లా మార్కెట్ అధికారి శ్రీనివాస్, ఆదిలాబాదన ఏఎంసీ కార్యదర్శి వెంకన్న, సీసీఐ సీపీఓ శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఉమెన్స్ సేఫ్టీ సైబర్‌క్రైమ్‌పై సందేహాలను తీర్చుకోవాలి

- ఎస్పీ ప్రవీణ్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

ఉమెన్స్ సేఫ్టీ సైబర్ క్రైమ్‌పై సందేహాలను తీర్చుకోవాలని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. సైబర్‌క్రైమ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా జిల్లా సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 21న ఎమెన్స్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ వాటిపై జిల్లా ప్రజలకు ఎలాంటి సందేహాలున్న పోలీసు అధికారులు అదనపు ఎస్పీ (ఆపరేషన్) కెఆర్‌కె ప్రసాద్‌రావు(ఐటి కోర్ ఇంచార్జి) సెల్ నంబర్ 9502536809, ఐటికోర్ రవికుమార్ సెల్ నంబర్ 9780304010 లకు ఫోన్ చేసి మీ ప్రశ్నలకి సమాధానాలు చెబుతారని, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఈ నంబర్లకు ఫోన్ చేసి సందేహాలను తీర్చుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత

ఆదిలాబాద్,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డకు ఆత్మీయ గుర్తింపు ఇస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆడబిడ్డ పెళ్లికి కష్టపడే ప్రతి తల్లిదండ్రికి కొండంత అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కున అందించి వారు పడే కష్టలో చేయూనివ్వడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పాల్గొని కోటి 11లక్షల విలువ గల రూపాయలను అర్హత గల లబ్దిదారులకు స్థానిక కౌన్సిలర్లతో కలిసి చెక్కులను అందజేశారు.మొదట కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఈపథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ఆదుకోవడానికి. బీజేపీ నేతలు వాటిని వక్రీకరిస్తూ ప్రజలకు అండగా ఉంటున్న పథకాలను మాత్రం ఉచిత పథకాలు అంటూ మాట్లాడడం హాస్యస్పదంగా ఉందని చైర్మన్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మాత్రమే ఆదరిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షులు అజయ్, కౌన్సిలర్లు సంద నర్సింగ్, పవన్‌నాయక్, ఆవుల వెంకన్న, పందరి భూమన్న, కో ఆప్షన్ సభ్యులు సంజయ్, ఏజాజ్, టీఆర్ఎస్ నాయకులు కొండ గణేష్, భూమన్న పాల్గొన్నారు.



## సంగెపు బొర్రన్నను పరామర్శించిన సీపీఎం నాయకులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో గాయపడిన దాన్నోరా గ్రామంలో ఇంటి దగ్గర కొలుకుంటున్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్నను గురువారం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు పూసం సచిన్‌లు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకన్నారు. నిత్యం రైతుల కోసం పని చేసే బొర్రన్న త్వరగా కోలుకోవాలని కోరారు.ఆయన కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి ఉన్నారు.





## లబ్దిదారులకు చెక్కులు అందజేత

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వివిధ గ్రామాలకు చెందిన పది మంది లబ్దిదారులకు గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్ అందజేశారు.ఈకార్యక్రమంలో మండల తహీసల్దార్ రాఘవేంద్రరావు, పలు గ్రామాల సర్పంచులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు రాములు, ప్రభాకర్, మహేందర్, లక్ష్యంపురం ఉప సర్పంచ్ గజంగుల స్వామి, వివిధ గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.



## గిరిజన గూడాల్లో దండారి సంబరాలు

సిరికొండ, ప్రభాతవార్త:

మండలంలోని గిరిజన గూడాల్లో దండారి ఉత్సవాల సంబరాలు ప్రారంభమయ్యాయి. గోండులకు ఆరాధ్యధైవమైన ఏత్మానూర్ దేవతకు కుంటగూడ, కోసుపటేల్‌గూడ, నేరడిగొండ, జెండాగూడ, తదితర గిరిజన గ్రామాల్లో ఆదివాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామపటేల్‌లు, భక్తులు ప్రత్యేకమైన పూజలు చేశారు.వాయిద్యాల చప్పుళ్లతో గల్లు, గల్లుమనే గజ్జల చప్పుల మధ్య సాగుతున్న నృత్యాగానాల కోలాహలంతో గిరిజన గూడాలు సందడిగా మారాయి. దండారి బృందాలు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లి అక్కడి వారితో కలిసి ఆటపాట వినోదాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపటేల్‌లు తొడసం బాహదు, కుమ్ర రావుజీ, మడావి గంగారాం, పెందూర్ గంగాధర్, ఆత్రం జలపతి, కుమ్రం జంగుబావు మధుకర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ రవికిరణ్‌యాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పడిగేల రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని గురువారం ప్రముఖ హోమియోపతి వైద్యులు, సినీ నిర్మాత డాక్టర్ రవికిరణ్ యాదవ్ పరామర్శించారు. మృతికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తలమడుగు పీఏసీఎస్ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, మేకల రవికాంత్, బర్ల వెంకటి, మోహన్, సంతోష్ ఉన్నారు.



# మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌ను ప్రారంభించిన కలెక్టర్

**నిర్మల్,ప్రభాతవార్త**

బోధ వ్యాధి నివారణకు, నియంత్రణకు చేపడుతున్న మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని గురువారం రోజు సిర్గాపూర్ గ్రామంంలో జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, అడిషినల్ కలెక్టర్ హేమంత్, రాష్ట్ర జాయింట్



డైరెక్టర్ ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరూ కూడా మాత్రలు వేసుకుని బోధకాల వ్యాధి నుంచి రక్షణ పొందాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ తుకారాం మాట్లాడుతూ బోధ వ్యాధి ఒకసారి సోకితే దానికి చికిత్స లేదని, అందుకని ప్రజలందరూ కూడా ముందుకు వచ్చి సిబ్బంది సూచన విధంగా మాత్రలు వేసుకోవాలని కోరారు. సిబ్బంది అందరూ కూడా అంకితభావంతో పనిచేసి లక్ష్యాన్ని పూర్తిచేయాలని కోరారు. ప్రజల్లో ఉన్న భయాన్ని అనుమానాల్ని తొలగించడానికి స్వయంగా జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, అడిషినల్ కలెక్టర్ హేమంత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్‌లు అక్కడే మాత్రలను వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రాజేంధర్, కార్యక్రమం నిర్వహణ అధికారి డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ రవీంధర్‌రెడ్డి, డిప్యూటీ డెమో రవీంధర్, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

**ముథోల్, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ముథోల్ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం ముథోల్ మండలం కేంద్రంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోధకాల వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం

### - వైస్ ఎంపిపి నారాయణరెడ్డి

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

జాతీయ బోధకాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామంలో గురువారం రోజున బోధకాల వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతీ ఇంటికి ఐవర్ మేక్టింగ్ డిఇసి, అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. మొదటగా ప్రజలకు దీనిపైన అవగాహన కొరకు మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఎం.ఆంజనేయులుకు లోకేశ్వరం వైస్ ఎంపిపి నారాయణరెడ్డి, ధర్మోరా సర్పంచ్ శారద భాస్కర్‌ల చేత మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. దోమకటు ద్వారా వచ్చే ఫైలేరియా (బోధకాలు) వ్యాధిని నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సమాయాత్తం అవుతూ ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రజలకు మందులను పంపిణీ చేస్తున్నారు. దీంతోపాటు నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయిస్తున్నారని తెలిపారు. ఈ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, విధిగా యేడాదికోమారు మాత్రలు తీసుకోవాలని సూచించారకు. వ్యాధినిరోధక దోమలను నివారించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సరోజ, గంగన్న, ఆశా వర్కర్ దేవపాల, అంగన్‌వాడీ విమల లలిత, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు మగ్గిడి భోజారెడ్డి, సాయెంధర్, ప్రకాష్, నవీన్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కోటి దీపోత్సవంలో పాల్గొనండి

### - కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

భైంసాలోని సుభద్రవాటిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఈనెల 31న నిర్వహించే కోటి దిపోత్స వ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్, జిల్లా అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్‌లు కోరారు. గురువారం సుభద్రవాటిక శిశుమందిర్ పాఠశాలలో పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని 31న సాయంత్రం 4.30 గంటలకు జరిగే ఈ ప్రొగ్రామ్‌కు శ్రీ భువనేశ్వరీ పీఠాధిపతి శ్రీ కమలానంద భారతీ స్వామిజీ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కోటి దీపోత్స వానికఇ సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందులో శిశుమందిర్ కమిటి సభ్యులు రమేష్ మాశెట్టివార్, రామకృష్ణగౌడ్, గంగాధర్ గౌడ్, నూకల సురేష్, పెండప్ కాశీనాథ్, డాక్టర్ నగేష్, తూము దత్తు, కొట్టె హన్మాండ్లు, దేవెంధర్, పోతన్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రహరీ గోడకు భూమిపూజ చేసిన జడ్పిటిసి

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

బాబాపూర్ గ్రామంలో గల ప్రైమరి పాఠశాలలో 22 లక్షల రూపాయలతో ఈజీఎస్ నిధులతో గురువారం ప్రహారిగోడ పనులను జడ్పిటిసి ప్రారంభించారు. అనంతరం స్థానికంగా ఉన్న జడ్పిహెచ్‌ఎస్, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో గల సౌకర్యాలను ఎండగట్టారు. పాఠశాలలో గల ఉపాధ్యాయులు విధులకు సరిగ్గా నిర్వహించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలతో నిండి ఉండటాన్ని చూసివిస్తు పోయారు. ఇకనైనా పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారురు. అలాగే స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తగిన సూచనలు ఇచ్చారు. బాబాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం మండలంలోని ఆదర్శ ప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ రమేష్, స్థానిక సర్పంచ్ దివ్య, ఎంపిటిసి గుజ్జూరి గణేష్, ఎంపిడిఓ శేఖర్, ఎస్ఎంసి చైర్మన్‌లు గ్రామ సభ్యులు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ వార్త



## వాహనాల తనిఖీ

**భైంసారూరల్,ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లా బాసర వెళ్లే జాతీయ రహదారి దేగాం గ్రామ బ్రిడ్జి వద్ద భైంసా ఏఎస్ఐ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ గంగ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అపరిచితులను ఎవరిని వాహనాల ద్వారా తీసుకు వెళ్లరాదని ఆయన అన్నారు. అదే విధంగా నిషేధిత పదార్థాలను కూడా వాహనాల ద్వారా రవాణా చేయకూడదని అలా చేసినట్లుయితే చట్టరిత్యా చర్యలు తప్పవని అన్నారు. కారులో ప్రయాణించే వారు సైతం మాస్కు తప్పని సరిగా ధరించాలని లేని యెడల జరిమానా తప్పదన్నారు. అంతే కాకుండా పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు హెచ్చరించి పంపించారు. సరైన పత్రాలు లేని వారికి ఫోటో ద్వారా జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న ముస్లీం దంపతులు

**బాసర, ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని గురువారం నిజామాబాద్‌కు చెందిన ముస్లీం భక్తులు దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులు కలిసి వంద రూపాయల అక్షరాభ్యాస మండలపంలో ఆలయ ముఖ్య అర్చకులు సుధీర్ దీక్షిత్ చేతుల మీదుగా రఫీక్‌కు అక్షరస్వీకార పూజలు చేయించారు. శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని సరియానుద్దీన్ మొహమ్మద్ కుటుంబ సభ్యులు తెలిపారు.

## భాజపా నూతన పట్టణ అధ్యక్షుని ఎంపిక

**బాసర, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ భైంసా పట్టణ మాజీ అధ్యక్షులు బాలాజీ సూత్రావే పట్టణ అధ్యక్షునిగా రెండు పర్యాయాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల ప్రకారం నూనత పట్ట అధ్యక్షునిగా ఎనుపోతుల మల్లేష్ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పడకంటి రమాదేవి, బాలాజీ సూత్రవే, తాలోడ్ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

# రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలవండి

**- ఎస్పి సురేష్‌కుమార్**

తవాంకిడి,ప్రభాతవార్త



రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవాలని కుమ్రం భీం జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురుస్కరించుకుని వాంకిడి పోలీస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ వాంకిడి మండలం ఎజెన్సీ ప్రాంతంలో కూడా ఇంత పెద్ద ఎత్తు రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడం సంతోషకరమని అన్నారు. అత్యవర సరిస్థితుల్లో రక్తం ఇవ్వడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. తలసేమియా,కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి ఎంతగానో అవసరం పడుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువ మొత్తంలో ఉందన్నారు. దానిలో భాగంగా ఈ రోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతి భద్రతల పరిరోణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయడకుండా విరోచితంగా సంఘ విద్రోమ శక్తులను ఎదుర్కొన్న పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. రక్తదానం చేయడం అనేది సామాజిక సేవా కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడతుందని తద్వారా ఆ వ్యక్తి కుటుంబం నిలుస్తుందని చెప్పారు. ఆరోగ్యంగా ఉండే ప్రతీ మనిషి ఆరు నెలలకోసారి రక్తదానం చేయాలని సూచించారు. అన్ని దానములో కన్న రక్తదానం చాలా గొప్పదని, ప్రతీ ఒక్కరు ఏదో ఒక సందర్భంలో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి పునర్జన్మ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన వాంకిడి శ్రీనివాస్, ఎస్ఐ దీకొండ రమేష్‌లను ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లావణ్య, పోలీసులు సిబ్బంది, యువకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## యాసంగి పంటలపై అవగాహన

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త



యాసంగి పంటలకు రైతులు సిద్ధం కావాలని న్యూ వెల్మల్ ఏఈవో అంబాజీ కోరారు. గురువారం గ్రామంలో యాసంగి పంటలపై, ఆయిల్‌ఫామ్ పంటలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకం గంగామణి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## భీం ఆశయాలు నెరవేరుద్దాం

**- జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

**- ఘనంగా కుమ్రం భీం వర్దంతి**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం కుమ్రం భీం ఆశయాలను నెరవేరుద్దామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తా వద్ద కుమ్రం భీం 82వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భీం విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఆదివాసిల సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. ఆదివాసిల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక దృష్టి సారించారని, పోడు భూములకు పట్టాలిస్తూ శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారి అన్నారు. ఆదివాసిలు సాగు చేస్తున్న పోడు భూములకు సర్వేలు జరుగుతున్నాయని వారి సమస్యల త్వరలోనే పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసిఎంస్ఎస్ చైర్మన్ కొమరం మాంతయ్య, కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు చీపరిశెట్టి శంకర్, ఆదివాసి ఉసాధ్యా సంఘం జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్, కోసిని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఆదివాసి నాయకులు బానయ్య, మడావి భీమ్‌రావ్, సుర్పం అర్జు సర్మెడిమారు, ఆత్రం జలపతి, సుర్పం రాంషా, సుర్పం కమలాబాయి, సుర్పం తారాబాయి, ఆదివాసిలు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతి రాజశేఖర్**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతి రాజశేఖర్ మాట్లాడుతూ ఈనెల 29,30వ తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, హకుక్కల కోసం టీయూడబ్ల్యూజేఎఫ్ ముందు నుండి పనిచేస్తుందని రాబోయే రోజుల్లో కూడా జర్నలిస్టుల హక్కుల కోసం ఫెడురేషన్ రాజీలేని పోరాటం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్‌లు, హెల్త్ కార్డులు, తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రపొందించనున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి. సురేందర్‌రావు, నీలి సతీష్, జిల్లా కోశాధికారి జి.కృష్ణమోహన్‌గౌడ్, జర్నలిస్టులు విష్ణుగౌడ్, నాగేందర్, లలిత్, పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న కలపను పట్టుకున్న సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఆసిఫాబాద్ ఎఫ్ఆర్ఓ అప్పలకొండ తెలిపిన వివరాల ప్రకారం.. డీఎఫ్ఓ ధినేష్ కుమార్ ఇచ్చిన ముందస్తు సమాచారం మేరకు జిల్లా కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద గురువారం ఉదయం తనిఖీలు నిర్వహిస్తుండగా ఊట్నూరు నుండి మందమర్రికి అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. వాహనంలో తనిఖీ చేయగా 15 కలప దుంగలు ఉన్నాయన్నారు. వాటి విలువ రూ. 1లక్షల74వేల371 ఉంటుందని తెలిపారు. పట్టుకున్న కలపను, వాహనాన్ని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. కలపను పట్టుకున్న వారిలో ఎఫ్‌బిఓ నాగేందర్, సిబ్బంది ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

## స్వయం ఉపాధి రంగంలోను రాణించాలి

**- జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

జైనూర్,ప్రభాతవార్త

యువత స్వయం ఉపాధి రంగంలోను రాణించాలని జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎం మిల్క్ పార్లర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతులు అయినా యువత స్వయం ఉపాధి రంగంలోను దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫోరోజ్‌ఖాన్, మండల విద్యాధికారి కుడ్మెత సుధాకర్, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, గెడాం లక్ష్మణ్, ఈవో శ్రీనివాస్, సన్‌రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, నాయకులు నరేందర్, అజ్జులాల, షేక్ అబ్బు, మౌలా, ధరం సింగ్, నిర్వాహకులు ముజాహిద్, సాజీద్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దసాకడలో ఘనంగా భోగీ పండుగ

కెరమెరి,ప్రభాతవార్త

ఆదివాసీల సాంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారవ్యవహారాలకు ప్రతీకగా నిలిచే దండారీ ఉత్సవాలు గురువారం మండలంలోని పెద్దసాకడ,మెట్టపిప్రి గ్రామాల్లో మొదలయ్యాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన సామాగ్రిని ముస్తాబు చేశారు. కాల్లకు గజ్జెలు కట్టుకుని గుస్సాడిలు అడుగులో అడుగు వేస్తు నృత్యం చేస్తు ప్రతీ ఆదివాసి గూడాల్లో కనువిందు చేయనున్నారు. పార,వెట్టే,తుడుం,పేప్రే,కలికోం, డోల్కి,గుమేలా,డప్పుల, తదితర సంగీత వాయిద్యాల శబ్దాలతో ఆదివాసి గూడాలు మారుమ్రోగనున్నాయి. పెద్ద సాకడ గ్రామంలో ఈ ఉత్సవాలు ముస్తాబవుతున్న సందర్భంగా బోగీ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా గుస్సాడిలు పోరీలను తయారు చేసి అనవాయితిగా వస్తున్న సాంప్రదాయబద్దంగా తమ గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లి మర్యాదలు స్వీకరించి ఆటా పాటలతో నృత్యాలు చేస్తారు. తర్వాతి సంవత్సరం తమ గ్రామానికి ఆ గ్రామ దండారీని ఆహ్వానిస్తారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ సోంజీ మట్లాడుతూ పూర్వీకుల కాలం నుండి వస్తున్న మా సాంస్కృతి , సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుర్సెంగ బిలాజీరావు, కట్టేరామ్, తిరుపతి,ఆత్రం రాజేశ్వర్, కనక శంకర్, లచ్చు,దందేరావు, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఓపెన్‌హౌజ్‌పై విద్యార్థులకు అవగాహన

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

పోలీస్ ఓపెన్‌హౌజ్‌పై ఎస్పి సురేష్‌కుమార్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు సాయుధ దళం వద్ద నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా పోలీసు ఓపెన్‌హౌజ్‌ను రిబ్బెన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీసుశాఖకు సంబంధించిన ఆయుధాలు, బాంబు స్క్వాడ్ పరికరాలు, కమ్యూనికేషన్‌కు సంబంధించిన పరికరాలను వివరాలను విద్యార్థులకు వివరించారు. దీంతో విద్యార్థులు ఆకస్తిగా ఆయుధాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి ఏఆర్ భీంరావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, సీఐలు సుధాకర్, రాణాప్రతాప్, ఆర్ఐలు భరత్ భూషన్, ప్రతాప్, శ్రీనివాస్, ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు, ఇరత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదివాసీ సంస్కృతికి తెలంగాణ ప్రభుత్వంలోనే ప్రత్యేక గుర్తింపు

**- జడ్పీ వైస్‌చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

జైనూర్, ప్రభాతవార్త

ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ ప్రభుత్వంలోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం మండలంలోని లేండిజాల గ్రామాన్ని ఐటిడిఏ చైర్మన్ కనక లెక్కరావు, మాజీ ఎంపి గొడాం నగేష్‌లతో కలిసి పర్యటించారు. కుమ్రం భీం విగ్రహ ప్రతిష్ఠాపనకై పూజలు నిర్వహించారు. కుమ్రం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దండారి ఉత్సవాల్లో భాగంగా ఆదివాసి ఆరాధ్యదైవం మెస్మసుర్ దేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి సంస్కృతికి ప్రత్యేక గుర్తింపునిస్తు దండారి ఉత్సవాలకు ప్రతీ బృందానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ చైర్మన్ కనక లక్కొరావు, మాజీ ఎంపి గొడాం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యుడు ఇంతియాజ్‌లాల, ఎంపిపి కుమ్ర తిరుమల, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, మండల ఉపాధ్యాక్షుడు చిర్లె లక్ష్మణ్; మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, సర్పంచ్‌లు మడావి భీంరావు, కుంర శ్యామ్‌రావు, నాయకులు మెస్రం అంబాజీరావు, రాందాస్, ధరంసింగ్, తదితరులు ఉన్నారు.







## జీవో 37ను వెంటనే రద్దు చేయాలి

కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.37ను వెంటనే రద్దు చేయాలని ఓయూ విద్యార్థి జేఏసి రాష్ట్ర కార్యదర్శి అన్నం నాగార్జున డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్య అనేది పేదలకు దూరం చేస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ బీటెక్, ఎంటెక్,ఎంబిఏ, ఎంసీఏల ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని పెంచుతూ జీవో నెం.37 జారీ చేసిందని పెంచిన ఆయా కోర్సుల ఫీజులను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజులు తగ్గించని యెడల ఓయూ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు యువకుడికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పరారీ...!

**✱ యువకుడికి తీవ్ర అస్వస్థత ✱ ఇచ్చోడ మండలంలో కలకలం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త



ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలంలో ఓ గిరిజన యువకుడికి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మత్తు ఇంజక్షన్ ఇచ్చిన సంఘటన గురువారం కలకలం రేపింది. స్థానికుల కథకం మేరకు మండలంలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల హరినాయక్ తండాకు చెందిన జాదవ్ శ్రీకాంత్ (26) యువకుడు సిరికొండల మండల కేంద్రానికి వెళ్లేందుకు గ్రామ సమీపంలోని బస్ షెల్టర్ వద్ద నిల్చుని ఉన్నాడు. అటు వైపు నుండి బైక్‌పై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆ యువకుడికి మత్తు మందుతో కూడిన ఇంజక్షన్ ఇచ్చి పారిపోయాడు. యువకుడు తీవ్ర అస్వస్థతు గురై స్పృహ తప్పి పడిపోయాడారు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి హుటాహుటిన ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించినట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపడుతున్నారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఎక్కడి నుండి వచ్చారు... తదితర వివరాలను సేకరిస్తున్నారు. ఈ సంఘటనతో స్థానిక ప్రజలు బయాందోళనకు గురవుతున్నారు.

## విద్యుత్‌శాఖ డీఈగా సంపత్‌కుమార్

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యుత్‌శాఖ డీఈగా సంపత్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీఈగా పనిచేసిన రాజన్న బదిలీపై వెళ్లడంతో అప్పటి నుండి కాగజ్‌నగర్ డీఈ వాసుదేవ్ ఇంచార్జిగా వ్యవహరించారు. అనంతపురం నుండి వచ్చిన సంపత్‌కుమార్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు.

## 317 జీవో రద్దు చేయాలని నిరసన

బెజ్జూర్, ప్రభాతవార్త



బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ముందు గురువారం స్థానిక నిరుద్యోగులు, ఉపాధ్యాయులు 317 జీవో రద్దు కోసం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు కుమ్రం భీం జిల్లాలో 317 జీవో రద్దు కొరకు చేస్తున్న నిరసనకు అనుబంధంగా 46వ రోజు మండలంలో నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ జీవో వల్ల స్థానిక నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతారని కావున వెంటనే ప్రభుత్వం ఈ 317 జీవోను రద్దుచేయాలని వారు కోరారు.

## బోధకాలు వ్యాధిని నివారించడమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



రెబ్బెన మండలంలోని కొండపల్లి గ్రామంలో నిర్వహించిన జాతీయ బోదకాలు నివారణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోదకాలు వ్యాధి నిర్మూళన కోసం రెండు సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి ఈనెల 22వ తేదీ వరకు మాత్రలు వేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 5లక్షల38వేల,668 మంది ఇందుకు అర్హులుగా ఉన్నారని వీరికి మాత్రలు అందించడానికి జిల్లాలో సామూహిక మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కోసం 1077 టీమ్‌లు ఏర్పాటు చేశామని ఇందులో 2155 మంది ఉండనున్నట్లు తెలిపారు. ప్రతీ వ్యక్తి 250 మందికి మాత్రలు వేస్తారని అన్నారు. ఒక సంవత్సరం కాలం పాటు శరీరంలోని వివిధ రకాల పురుగులను నశింపచేసే విధంగా ప్రభుత్వం ఐవర్‌మెక్టిన్ అనే మాత్రనే తీసుకొచ్చిందని దీనిని వ్యక్తుల ఎత్తును ఆధారంగా తీసుకుని అందించడం జరుగుతుందన్నారు. ఈ మాత్రలు తీసుకోవడానికి అందుబాటులో లేని వారు ఈనెల 28వ తేదీ వరకు మాత్రలు అందించడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాత్రను వేసుకున్నారు. తదానంతరం కొండపల్లి గ్రామంలో శానిటేషన్ విధానాన్ని పరిశీలించారు. నీళ్ల నిల్వ ఉండకుండా చూడాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అదనపు వైద్యాధికారి సుధాకర్ నాయక్, ఎంపిపి సౌందర్య ఆనంద్, తహసీల్దార్ మల్లి కార్జున్, ఎంపిడిఓ సత్యనారాయణసింగ్, ఎంపిటిసి రఘుపతి, సర్పంచ్ శాంత, మెడికల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హరితహారానికి నర్సరీ మొక్కలు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టిసారించాలని, రానున్న వేసవిలో నర్సరీ బెడ్‌పై ఎండతాగకుండా గ్రీన్ షెడ్, నెట్‌లు వేయాలని సూచించారు. నర్సరీలలో అన్ని రకాల మొక్కలు ఉండేలా చూడాలని హరితహారానికి కావల్సిన మొక్కలు సిద్ధం చేసుకోవాలని పటిష్ట ప్రణాళిక చేసుకోవాలని, నర్సరీ మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాస్, సూపరింటెండెంట్ కుటుంబ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం

జైనూర్, ప్రభాతవార్త

జైనూర్ మండల కేంద్రంలో పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జైనూర్ పోలీస్‌స్టేషన్‌లో భారతి గ్లోబల్, కేరళా గ్రామర్ పాఠశాలల విద్యార్థులకు సీఐ రామకృష్ణ పోలీసు వ్యవస్థ, సమాజంలో పోలీసుల పాత్ర వివరించారు. విధి నిర్వహణలో భాగంగా అమరులైన పోలీసులను స్మరించుటకు ఈ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి, గ్లోబ్, కేరళా గ్రామర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరేందర్, నజీం, షేక్ జమీల్, కెరళా గ్రామర్ పాఠశాల ఇంచార్జి షేక్ అచల్, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక త్రిశూల్ పహాడ్‌పై సత్యనారాయణ ఆలయ ప్రాంగణంలో క్లీన్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యనారాయణ ఆలయం యొక్క పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్‌ను సేకరించి సంచుల్లో నింపి మున్సిపాలిటికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ తిరుపతి, ఆసీఫ్, ఎన్ఎస్ఎస్ పీఓ రవి, ఆనంద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



క్లీన్ ఇండియా కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

# పర్లపల్లిలో నీతి ఆయోగ్ బృందం పర్యటన

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** మండలంలో నీతిఅయోగ్ బృందం గురువారం పర్యటించింది. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పర్లపల్లిలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఇంకుడు గుంతలను, అంగన్వాడీ కేంద్రాన్ని బృంధం పరిశీలించింది. డిప్యూటీ సెక్రటరీ షోయబ్ అహ్మద్ కలాల్, సెంట్రల్ వాటర్ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ రాకేశ్‌శర్మ స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను అభినందించారు. బృంధం వెంట కలెక్టర్ ఆర్వీ కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.







## గడువు ముగిసినప్పటికీ ప్రారంభానికి నోచుకోని పనులను తిరిగి టెండర్లు పిలవాలి

### - అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గడువుముగిసినప్పటికీ ప్రారంభానికి నోచుకోని పనులకు తిరిగి టెండర్లు పిలవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తో కలిసి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించేలా ఎప్పటికప్పుడు ఎంబిలు నమోదు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రగతి నిధులు అందుబాటులో ఉన్నందున బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పనులు ప్రారంభించనికాంట్రాక్టర్లకు నోటీసులుఇవ్వాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ సిబ్బంది తమ విధులకు సంబంధించి దినసరి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కమీషనర్ బి.సుమన్ రావు,



ఎస్ఇ చిన్నా రావు, ఈఈ మాధవి, డిఇ రవి కుమార్, ఎఇలు మునీందర్, జమీల్, షాబాద్, సౌమ్య, పబ్బాల శ్రీనివాస్, రాంజీ తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కన్నుమూత

### - నివాళులర్పించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ స్వరాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి వెలిచాల జగపతిరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా గురువారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగపతి రావు మరణించడం బాధాకరం,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## ఇంటి పరిసరాల పరిశుభ్రతే సమాజానికి రక్ష

### - జిల్లా ఇండస్ట్రీయల్ మేనేజర్ నవీన్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఇంటి పరిసరాల పరిశుభ్రత సమాజానికి రక్ష అని కరీంనగర్ జిల్లా ఇండస్ట్రీయల్ మేనేజర్ నవీన్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య అన్నారు. విద్యార్థులు వారి వారి ఇండ్లలో, పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను తడి చెత్తగా, పొడి చెత్తగా ప్రమాదకర వస్తువులుగా వేరు చేసి మీ ఇంటి ముందుకు వచ్చిన మున్సిపల్ చెత్త బండిలో వేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని మున్సిపల్ కమీషనర్ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన స్వచ్ఛత సర్వేక్షణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రతే ఈ సమాజానికి రక్షా అని పిల్లలు ఇప్పటి నుండే పరిసరాల పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సిరిమల్లె మహేష్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి





### - జిల్లా విద్యాధికారి రాధాకిషన్

**చందుర్తి, ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకిషన్ అన్నారు. గురువారం చందుర్తి మండలంలో చందుర్తి, జోగాపూర్, కిష్టంపేట, సనుగుల గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు నూతనంగా చేపట్టిన రాయడం, చదవడం (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు చేస్తున్న తీరు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన, నాణ్యమైన పాఠ్యాంశాలను తయారు చేసి బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు, క్లస్టర్ మానిటరింగ్ అధికారులు గుర్రం మల్లారెడ్డి, తిరుపతి, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్, విక్కుర్తి లక్ష్మీనారాయణ ఉన్నారు.

## భద్రత చెక్ అందజేసిన పోలీస్ కమీషనర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఎ.గోపాల్ గుండె పోటుతో మరణించగా ఆయన భార్య రాధమ్మ, కుమారుడు ప్రశాంత్‌కు భద్రత ఎక్స్‌గ్రేషియా నుంచి 7,99,160 రూపాయల చెక్‌ను సిపి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎఓ నాగమణి, సూపరింటెండెంట్స్ ఇంద్రసేన రెడ్డి, నాగేశ్వర్ రావు, సిసి శ్రావణ్ కుమార్ ఉన్నారు.

## ఓసిపి 3 అధికారులతో భారీ యంత్రాల పూర్తి వినియోగంపై సమీక్ష



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఓసిపి 3 అధికారులతో భారీ యంత్రాల పూర్తి వినియోగంపై సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ గురువారం కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. ఓసిపి 3లో ఉన్న భారీ యంత్రాల పని తీరు, వాటి యొక్క సామర్థ్యం, వాటి లక్ష్యాలు తదితర అంశాలపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఓసిపి 3లో ఉత్పత్తి, ఉత్పాదకత పెరగడం కోసం తీసుకోవాల్సిన చర్యలపైన అధికారులతో చర్చించి భారీ యంత్రాల పని గంటలను పూర్తి స్థాయిలో వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒక వేళ భారీ యంత్రాల మరమ్మత్తుల కోసం ఎక్కువ సమయం వేచి చూడకుండా త్వరగా పూరి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిఎం అన్నారు. సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, బేస్ వర్క్‌షాప్ ఇన్‌ఛార్జి రామక్రిష్ణ, డ్రాగ్ లైన్ ఇన్‌ఛార్జివిజయ్ కుమార్, షావల్ సెక్షన్, డ్రిల్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామ పంచాయతీ 9 కేటగిరిలలో జాతీయ పంచాయతీ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి గ్రామ పంచాయతీ 9 కేటగిరిలలో జాతీయ పంచాయతీ అవార్డు కోసం దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పిఅండ్ఆర్‌డి జాయింట్ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జాతీయ పంచాయతీ అవార్డు కార్యక్రమంపై ఎంపివోలు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్షించారు. 2030 సంవత్సరం నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గ్రామ పంచాయతీ స్థాయిలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 9 కేటగిరిల వారీగా గుర్తించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా 2021-22 సంవత్సరానికి గాను జాతీయ పంచాయతీ అవార్డులకు గాను అక్టోబర్ 31లోగా 9 కేటగిరిలలో గ్రామ పంచాయతీల నుంచి దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిపిఓ చంద్రమౌళి, డిఆర్‌డిఓ వి.శ్రీధర్, జడ్పి సీఈవో ఎం.శ్రీనివాస్, డిఎల్‌పివో రాంబాబు, పంచాయతీ డిపిఎం రజాక్ తదితరులున్నారు.

